నాలుగు పేజీలు అ. బి. 0—1—0

గోలకొండ పత్రిక

హైదరాబాద్ 22-4-55 శుక్రవారం

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

గోలకొండ పత్రిక
సంవత్సరం చందా వి.పి. రు. 25—0—0
అరుమాసముల చందా „ 13—0—0
మూడు మాసముల „ 6—12—0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు
మేనేజరు
గోలకొండ పత్రిక

స్థాపితము 1925
రిజిస్టర్డు H నెం. 45

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ.

సంపుటము 8
సంచిక 90

అమెరికాకు 1600 కోతుల ఎగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

ఈనెల ప్రత్యేక విమానంలో 1600 కోతులు అమెరికాకు ఎగుమతి చేయబడ్డాయి. పోలియోవాక్సీన్ తయారు చేయడం కనిపెట్టబడిన తర్వాత యీ ఎగుమతికి భారత ప్రభుత్వ మంగీకరించింది. కొన్ని వారాల క్రితం కోతులపై న్యూక్లియర్ ప్రయోగాలు జరిపించడం ఇష్టం లేక యీ ఎగుమతిని కేంద్ర ప్రభుత్వం నిషేధించి ఉంది. పోలియో వాక్సీన్ పరిశోధనలు ప్రయోగాలకు గాను అమెరికాకు లక్షకోతు లవసరమట. [యు-పి-ఐ]

క్విమోయ్, మాట్సూ దీవులనుండి చాంగ్ ఉపసంహరణ

జాతీయ చైనాను ఒప్పించేందుకు అమెరికన్ నాయకులఫార్మోజా ప్రయాణం

వాషింగ్టన్, ఏప్రిల్ 21

ప్రపంచశాంతి, శ్రేయస్సులదృష్ట్యా క్విమోయి, మాట్సూ దీవులనుండి జాతీయ చైనా దళాలను ఖాళీచేయించడానికి జాతీయ చైనా ప్రభుత్వంచే ఏర్పాట్లు జరిపించేందుకే ఈ వేళ అయింట్ ఛీఫ్స్ ఆఫ్ స్టాఫ్ అధ్యక్షుడు అడ్మిరల్ రాడ్‌ఫోర్డు, అసిస్టెంట్ స్టేట్ సెక్రెటరీ వాల్టర్ రాబర్టసన్‌తో పాటు ఫార్మోజాకు బయలు దేరి వెళ్ళాడు.

ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తూ అమెరికన్ రాజకీయాధికారి ఒకరు క్విమోయి, మాట్సూ దీవులను ఖాళీ చేయడం విషయంలో అమెరికా వ్యతిరేకించదు గాని దీనివల్ల జాతీయ చైనా నైతికత దెబ్బతినగలదేమోనని అనుమానంగా ఉందని అందువల్ల నేడు ఫార్మోజా బయలుదేరి వెళ్ళిన రాడ్‌ఫోర్డు, రాబర్టసన్‌లు చాంగైషేక్‌తో సంప్రదించి యీ విషయంలో జాగ్రత్తలు పడగలరనీ అన్నాడు. అమెరికా సహాయం ఉన్నా లేకున్నా క్విమోయి, మాట్సూ దీవులను తమ దళాలు కాపాడితీరతాయని ఇది వరలో చాంగ్ అనేకసార్లు ప్రకటించి ఉన్నందున వీరికని శాంతివరకు కష్టసాధ్యమేనని అనుకుంటున్నారు. రాబర్టసన్ చాంగైషేక్ పురాతన మిత్రుడు కావున, రాడ్‌ఫోర్డు జాతీయ చైనా వాది కాబట్టి వీరిద్దరు తమ ప్రయత్నంలో సఫలురు కాగలరని ఫార్మోజాకు వంపబడినట్లు తెలుస్తున్నది. వచ్చే ఒకటిరెండు నెలల్లో క్విమోయి, మాట్సూలు ఖాళీ చేయబడగలవని అన్నడే స్టేట్ సెక్రటరీ డల్లస్ ఆస్ట్రేలియా ప్రధాని రాబర్టు మెంజీస్‌కు తెలియజేసాడట కూడా.

(యు. పి. ఐ)

దక్షిణ భారత హిందీ ప్రచార సభ

ప్రాథమిక పరీక్ష ఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 21

దక్షిణ భారత హిందీ ప్రచారసభవారు గత ఫిబ్రవరిలో జరిపిన ప్రాథమిక పరీక్ష ఫలితాలు - హైద్రాబాద్ రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర ప్రాంతాలకు సంబంధించినవి. ఈ క్రింద ఇవ్వబడుతున్నవి:

హాయిద్రాబాద్:

ప్రథమ శ్రేణి:

5843 44 5939 45 48 51 53 99 6000 5 28 మరియు 45.

ద్వితీయ శ్రేణి:

5799 5802 16 20 23 25 26 33 39 56 58 61 63 66 71 72 75 నుండి 77 83 నుండి 85 87 92 5904 6 నుండి 8 18. 29 37 38 40 నుండి 44 46 47 49 52 55 58 61 63 నుండి 67 71 73 74 80 83 84 85 87 96 నుండి 98 6002 నుండి 4 7 నుండి 11 13 నుండి 17 20 నుండి 22 24 26 29 34 37 44 49 నుండి 52 55 59 60 65 66 69 70 73 74 మరియు 76 నుండి 79.

ఇతర ప్రాంతాలు:

ప్రథమ శ్రేణి:

6084 86 మరియు 88.

ద్వితీయ శ్రేణి:

6083 85 మరియు 87.

లోకసభ వాయిదా

చనిపోయిన ఎం పి. అంత్యక్రియల సందర్భంగా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

నిన్న కాలు ప్రమాదంలో చనిపోయిన పార్లమెంటు సభ్యుడు దేవీదత్త పంత్ కాయానికి యీ వేళ మధ్యాహ్నం అంత్యక్రియలు జరిగాయి. ఈ మధ్యాహ్నం 1-30 లకు మొదలైన శవ ఊరేగింపులో సభ్యులు పాల్గొనేందుకు వీలుగా నేడు రాజ్యసభ మధ్యాహ్న విరామం పొడిగింపబడింది.

లోకసభ పంత్ మృతికి సంతాప సూచకంగా నేడు వాయిదా పడింది. సభ్యులు రెండు నిముషాలు మౌనంపూని మృతునిపట్ల గౌరవ సూచకంగా నిలువబడ్డారు.

లోకసభలో నేడు స్పీకర్ మావలంకర్, హోంమంత్రి పంత్‌లు దేవీదత్త పంత్ మృతిపట్ల సంతాప ప్రకటనలు చేశారు. (యు. పి. ఐ)

ఎస్. ఎమ్. జీలానీ ఆసియా పర్యటన

1001 మైళ్ళ సైకిల్ పందెం సందర్భంలో

హైద్రాబాద్, ఏప్రిల్ 21

ప్రపంచఅంతర్జాతీయ 1001 మైళ్ళ సైకిల్ ఛాంపియన్ షిప్ గౌరవ కార్యదర్శి ఎస్. ఎం. జీలానీ ఆసియా దేశాలతో సంబంధాల ఏర్పరచుకొనుటకు పర్యటనకు మే నెల రెండవ వారంలో బయలుదేరుతున్నాడు. జీలానీ బర్మా ఇండోనీషియా సిలోన్ ఆఫ్ఘనిస్థాన్ పాకిస్థాన్ దేశాలకు వెళ్ళి ఈసైకిలింగ్ పోటీలో ఆదేశాలప్రతినిధులు పాల్గొనవలెనని కోరగలడు. తన ప్రయాణ ప్లానును నిర్ణయించుకొనుటకు జీలానీ నేడు బొంబాయి వెళ్ళాడు. బొంబాయినుండి ప్రపంచ పర్యటనకు బయలు వెళ్ళుతున్న భారతీయసైకిలింగ్ టీమును చూడగలరు. హైద్రాబాద్‌కు ఏప్రిల్ 25 న తిరిగివస్తారు వీరు.

(యు. పి. ఐ.)

శాంతియుత సహజీవనం

ఒకటే పరిష్కారమార్గమని కృశ్చేవ్

ప్యారిస్, ఏప్రిల్ 21

కమ్యూనిస్టు, కేపిటలిస్టు విధానాలు మధ్య శాంతియుత సహజీవనమే సహేతుకమైన పరిష్కార మార్గమని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి నికిటా కృశ్చేవ్ నేడు వార్సాలో మాట్లాడుతూ అన్నాడు. రష్యా కాపిటలిజానికి పూర్తి వ్యతిరేకమని కూడా అతడు అన్నాడు.

నేదాతడు సోవియటు పోలిట్ బ్యూరోలో పదిమంది 10వ వార్షిక సమావేశంలో కావించిన ప్రసంగాన్ని వార్సా రేడియో ప్రసారం చేసింది.

(యు.పి.ఐ)

ఆంధ్రలో స్పీకర్ పదవికి 7 గురి పోటీ

ఏకగ్రీవ ఎన్నికకై ప్రకాశంగారితో నాయకుల మంతనాలు

కర్నూలు, ఏప్రిల్ 21

శనివారంనాడు జరుగనున్న ఆంధ్ర శాసనసభా స్పీకరు ఎన్నిక సమస్య శాసనసభా కాంగ్రెస్‌పార్టీలో కలవరం కలిగిస్తున్నది. స్పీకర్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడాలని పార్టీ తలపోస్తున్నప్పటికీ ఇప్పటికే 7 గురు అభ్యర్థులు పోటీకి తయారుగా ఉన్నారు.

ఆంధ్ర నూతన శాసనసభా సమావేశం రేపు శుక్రవారం ప్రారంభమౌతున్నది. నూతన శాసనసభ్యులు ప్రమాణస్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమనిర్వహణకు గాను శ్రీ కె. బోజిరెడ్డిగారిని గవర్నర్ తిరిగి తాత్కాలిక స్పీకరుగా నియమించారు. శనివారంనాడు స్పీకర్ ఎన్నిక జరుగుతుంది. అనాడే శాసన సభలో గవర్నర్ ప్రసంగిస్తారు. గవర్నర్ ప్రసంగంపై సోమవారం నుండి 3 రోజులచర్చ జరిగిన అనంతరం శాసనసభ నిరవధికంగా వాయిదాపడుతుంది. ప్రస్తుత శాసనసభలో 196గురు సభ్యులున్నారు. కాంగ్రెస్ 146, కమ్యూనిస్టుపార్టీ 15, పి.ఎస్.పి. 13, స్వతంత్రులు 22. వీరందరికి సరిపడేట్లు అసెంబ్లీ ఛేంబర్ 20 వేల ఖర్చుతో పునర్నిర్మింపబడింది.

స్పీకర్ ఎన్నిక సమస్య

స్పీకర్ ఎన్నికకుగాను ఇప్పటికి పోటీకి తయారుగా ఉన్నవారు (అందరూ విశ్వకాంగ్రెస్‌కు చెందినవారే) శ్రీయుతులు ఎన్. వెంకట్రావు, కె. కోటిరెడ్డి, ఎ. కాళేశ్వరరావు, ఎల్.ఎన్. దొర, కె. వి. వేమారెడ్డి, (బద్దెనందరెడ్డి, ఎం. ఆర్. అప్పారావుగార్లు.

నేడుఆంధ్ర మంత్రులు సమావేశమై స్పీకర్ ఎన్నిక సమస్యను చర్చించారు. స్పీకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నికోట్లు చేయడానికాను నేడు ముఖ్యమంత్రి గోపాలరెడ్డి, మంత్రులు కళావెంకట్రావు, కె. చంద్రమౌళి మరికొందరు కాంగ్రెసు పార్టీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశంగారిని కూడా కలిసి సంప్రదించారు.

(యు.పి.ఐ.)

అగ్గిపెట్టెల పరిశ్రమ స్కీము

ప్రోత్సాహకులు కార్మిక ప్రతినిధుల సమావేశం

హాయిద్రాబాద్, ఏప్రిల్ 21

అగ్గిపెట్టెల తయారు చేయదలుస్తున్న వివిధ యూనిట్లు కార్మికులు మరియు ప్రోత్సాహకుల సమావేశం నగరపు అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించునది ఫెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ కోఆపరేటివ్స్ లిమిటెడ్ ఆవరణలో ఇటీవల జరిగినది. ఈ సమావేశానికి సూరుమంది హాజరయినారు. కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ శ్రీ కె. ఐ. విద్యాసాగర్ అధ్యక్షత వహించారు దీనికి.

శ్రీ విద్యాసాగర్‌గారు సమావేశ ప్రారంభంలో అగ్గిపెట్టెల పరిశ్రమ స్కీము ప్రాధాన్యాన్ని వివరించారు. దీనివల్ల రెండువరకముల లాభాలుఉన్నవని అగ్గిపెట్టెల కార్మికులకు పనిని చూపడమే కాక చౌక ధరలలో ప్రజలకు అగ్గిపెట్టెలు దొరుకునటుల చేయగలదని అన్నారు. నిరుద్యోగ సమస్యను సహకారవిధానము చాలావరకు పరిష్కరింపగలదని ఈ స్కీము అమలులకు ఇది ఎంతో ఉపయుక్తమైనదని అందువల్ల సహకారసంస్థల ఈ పరిశ్రమను నడుపుటకై ఏర్పరచుకొనాలని ఈపరిశ్రమవల్ల ఆసక్తికల వారంతా దీని విజయానికై కృషి చేయాలనీ కోరారు.

బల్దా సహకార సంఘముల ఇన్‌స్పెక్టర్ ఈ స్కీము వివరముల తెలుపుతూ, అగ్గిపెట్టెల తయారుచేసేసాసైటీలకు విక్రయము సభ్యులతో మేనేజింగ్ కమిటీలు ఉండాలని మీలో నలుగురు ఎన్నుకొనబడి మిగతావాళ్లను ప్రభుత్వంచే నామినేట్ చేయబడుట అవసరమని తెలిపారు. సహకార సంస్థలకు ఎఫ్. ఐ. సి. ముడిసరుకులు ఈవరిశ్రమకు అవసరమైన యంత్ర పరికరాలు కార్మికుల జీతనాల రూపంలో అవసరమైన ఆర్థిక సహాయం చేస్తుంది. ఇప్పటి యూనిటుకు రు. 15 వందల వరకు సహాయం చేస్తుంది. దానికి వడ్డీ మూడున్నర శాతము ఉంటుంది. మూడు సంవత్సరములలోగా అప్పును తీర్చవలెను. సహకార సంస్థల సభ్యత్వం 15 నుండి 20 వరకు ఉండవచ్చును. ప్రతి సభ్యులు రు. 20 విలువగల షేరును కొనుక్కొనాలి. దానిని నెలకు రెండు రూపాయలచొప్పునచెల్లించవచ్చును. సభ్యత్వరుసుము 8 అణాలుఉంటుంది. సభ్యుని షేరు విలువ మొత్తము అతను యివ్వదలచవచ్చును. ఈ యూనిట్లు తయారు చేసే అగ్గిపెట్టెల అమ్మకము మార్కెటింగ్ బాధ్యతను ఎఫ్. ఐ. సి. చూచుకొనగలదు.

పది యూనిట్లవారు ఈ సమావేశంలోనే సహకారసంస్థల ఏర్పరచుకొనుటకు నిర్ణయించుకొన్నారు. ఒకొక్క యూనిట్ విరియే భాగంలో పనిచేయవలెనో నిర్ణయింపబడినది. ఇన్‌స్పెక్టర్ ఈ ప్రాంతాలకు వెళ్ళి విచారించి తర్వాత ఈ సొసైటీల రిజిస్టరు చేసుకొంటారు. రోజుకు 25 గోసులు చొప్పున ఈ యూనిట్లు ఉత్పత్తి చేయగలవు. ఇవి తరగతి ఫ్యాక్టరీలుగా లెక్కకట్టబడుతవి. (యు పి-ఐ)

ఆసియా ఆఫ్రికా రాజ్యాలు

బాండుంగ్, ఏప్రిల్ 21

ఆసియా ఆఫ్రికా రాజ్యాలతుల్య ఆర్థిక వాణిజ్య సహకారాన్ని గూర్చి ఆసియా ఆఫ్రికాతుల్యసభ ఆర్థికకమిటి ఇక్కడ చర్చించినది. ఈకమిటీ కాంతియుతమయిన ఆర్థిక వాణిజ్య సహకారానికై మార్గాలు అన్వేషిస్తున్నది. ఇది బహుశః రేపు గూడా సమావేశమవవచ్చును. ఇండోనీషియా ఆర్థిక వ్యవహారాలమంత్రి ఆధ్వర్యంలో ఈకమిటి పనిచేస్తున్నది.

సహాయంచేస్తుంది. ఇప్పటి యూనిటుకు రు. 15 వందల వరకు సహాయం చేస్తుంది. దానికి వడ్డీ మూడున్నర శాతము ఉంటుంది. మూడు సంవత్సరములలోగా అప్పును తీర్చవలెను. సహకార సంస్థల సభ్యత్వం 15 నుండి 20 వరకు ఉండవచ్చును. ప్రతి సభ్యులు రు. 20 విలువగల షేరును కొనుక్కొనాలి. దానిని నెలకు రెండు రూపాయలచొప్పునచెల్లించవచ్చును. సభ్యత్వరుసుము 8 అణాలుఉంటుంది. సభ్యుని షేరు విలువ మొత్తము అతను యివ్వదలచవచ్చును. ఈ యూనిట్లు తయారు చేసే అగ్గిపెట్టెల అమ్మకము మార్కెటింగ్ బాధ్యతను ఎఫ్. ఐ. సి. చూచుకొనగలదు.

పది యూనిట్లవారు ఈ సమావేశంలోనే సహకారసంస్థల ఏర్పరచుకొనుటకు నిర్ణయించుకొన్నారు. ఒకొక్క యూనిట్ విరియే భాగంలో పనిచేయవలెనో నిర్ణయింపబడినది. ఇన్‌స్పెక్టర్ ఈ ప్రాంతాలకు వెళ్ళి విచారించి తర్వాత ఈ సొసైటీల రిజిస్టరు చేసుకొంటారు. రోజుకు 25 గోసులు చొప్పున ఈ యూనిట్లు ఉత్పత్తి చేయగలవు. ఇవి తరగతి ఫ్యాక్టరీలుగా లెక్కకట్టబడుతవి. (యు పి-ఐ)

కసాయి అమ్మకం పన్ను

వ్యాపారస్తుల సంతృప్తి

హాయిద్రాబాద్, ఏప్రిల్ 21

హైద్రాబాద్ రాష్ట్ర ధాన్యవ్యాపారస్తుల సంఘ ఆధ్వర్యపర సర్వ సభ్యుల సమావేశంలో ప్రభుత్వం ఏకస్థాయి పన్నును ప్రవేశపెట్టినందుకు అభినందనలు తెలుపబడినవి. ఇప్పటివరకు కాయధాన్యం పప్పులపై బహుముఖఅమ్మకం పన్ను ఉండి ఉండెను.

సింగిల్ పాయింట్ సేల్సు టాక్స్ అమల్లోకొన్నిసడ్డీకరణలమీరుటకై సేల్సు టాక్సు కమీషనర్ వద్దకు ఒక ప్రతినిధివర్గాన్ని పంపుటకు నిశ్చయించనైనది. (ఎ. ఎన్. ఎస్)

గ్రీస్‌భూకంపంలో 8 మందిమృతి

నగరాలకు నగరాలే నేలమట్టమైనట్లువార్త

ఏథెన్స్, ఏప్రిల్ 21

నిన్న మొన్నటి కాక నేడుకూడా సంభవించిన భయంకరమైన భూకంపం ఫలితంగా గ్రీస్ ఈశాన్య తీరంలోగల వోలోస్ నగరము దానిపరిసర ప్రాంతాలు హతాహతమై ధ్వంసమైపోయాయి. ఇక్కడికి భూకంపంఏర్పడిన స్థలానికి రవ్వ టెలిఫోన్ సంబంధాలు కూడా పాడయ్యాయి. ఈభూకంపం వల్ల కనీసం 8 గురు చనిపోయి ఉంటారని ప్రధాని అలెగ్జాండర్ పాపాస్ కార్యాలయంనుండి ప్రకటన వెల్వడింది.

కాని అనధికార పూర్వకంగాచేరిన వార్తలప్రకారం 8 మంది చనిపోయారనీ 60 మందికి పైగా గాయపడ్డారనీ తెలుస్తున్నది. ఇంతకన్నా ఎక్కువమందే మరణించి ఉండవచ్చు. ఫ్యాక్టరీలకు ఫ్యాక్టరీలే కూలిపోయినందున వాటి క్రిందనే వర్కర్లు కూడా సమాధిఅయి ఉంటారు. నిన్న మూడు మొన్న మూడు కూడా ఇక్కడ భూకంపం సంభవించినందున నష్టంకాగా మిగిలిన భవనాలు నేలమట్టమయ్యాయి. వోలోస్‌లోనే కాక భూకంపం లిమియా, లారిస్సా, జిరికాలా, ఫార్సలా, సాఫాడెస్ నగరాల్లో కూడా సంభవించింది. విమానాలు, యుద్ధనౌకలద్వారా ఏథెన్స్, నలోనికాలనుండి సహాయం పంపబడుతున్నది. (యు.పి.ఐ.)

"ఫారోజా ఫారోజన్నదే"

ప్రోత్సాహకరంగా లేని కొటేలావాలా వ్రణాళిక

బాండుంగ్, ఏప్రిల్ 21

ఫారోజా సమస్యను 8 రాజ్యాల వారు చర్చించడానికాను తాను ప్రతిపాదించిన పంచసూత్ర ప్రణాళికను బుట్టలోపేసే ప్రయత్నాలు సాగుతున్నాయని నేడు సిలోన్ ప్రధాని కోటేలావాలా ఇక్కడ అన్నారు. కొటేలావాలా మూడవ ప్రకారంనిన్నటి 8 రాజ్యాల చర్చలు జరుగవలసి ఉన్నాయి కాని జరుగలేదన్న సంగతి పాఠకులకు విదితమే.

తన పంచసూత్ర ప్రణాళికను బుట్టదాఖలు చేయనివ్వననీ 'ఫారోజా ఫారోజన్నదే' అన్నది ప్రాతిపదికగా చర్చలు సాగాలనీ నేడుకూడా కోటేలావాలా అన్నాడు. సిలోన్ ఎలా భారతీయులది కాదో అలాగే ఫారోజా చైనావారిది కాదని ఆయన వాదం. ఫారోజాను తమస్థ పరిస్తే చాంగైషేక్ ఏమికావాలన్న ప్రశ్నకాయన ఆ విషయం తర్వాత ఆలోచిద్దామన్నాడు.

కొటేలావాలా పంచసూత్ర ప్రణాళిక కొలంబో రాజ్యాల్లోని మిగిలిన నాల్గు రాజ్యాలకే ప్రోత్సాహకరంగా లేదు. ఆయన సూచనలివి:

(1) క్విమోయి, మాట్సూ దీవులను ఖాళీచేయడం, (2) ఫారోజా నుండి అమెరికా నౌకాదళాన్ని ఉపసంహరించడం, (3) ఫారోజా దీవులకు సంబంధించిన యుద్ధ విరమణ ఒడంబడిక, (4) ఆసియా రాజ్యాల కంట్రోల్‌లోగాని యూనో ఆధీనంలోగాని 5 ఏళ్ళపాటు ఫారోజాను ఉంచడం, (5) తర్వాత ప్లెబిసైటు.

(యు.పి.ఐ)

రాయచూర్‌లో సోషల్ సర్వీస్ క్యాంపు

హైద్రాబాద్, ఏప్రిల్ 21

హైద్రాబాద్ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాయచూర్‌లో 50 మంది విద్యార్థులచే ఒక సోషల్ సర్వీస్ శిబిరాన్ని నిర్వహించగలదు.

యూత్ కాంగ్రెస్ కన్వీనర్ ఎ. యాదగిరిరావు నాయకత్వాన ఏప్రిల్ 25 న హైద్రాబాద్‌నుండి విద్యార్థి దళం రాయచూర్‌కు వెళ్ళుతుంది.

నిర్ధారిత తెలుగు టైపురైటరు విషయంలో ఆంధ్రముఖ్యమంత్రితో సమాలోచనలు

హాయిద్రాబాద్, ఏప్రిల్ 21

ఆంధ్ర, హాయిద్రాబాద్ రాష్ట్రాలకు తెలుగు టైపురైటర్‌ను స్థిరపరిచే కృషిలో సంయుక్త అవసరమని అందుకుగాను సంయుక్త కమిటీ ఏర్పాటు జరగాలనీ తెలుగు సంస్కృతి సంఘం తరఫున ఒక రాయబారవర్గం ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఢిల్లీ వెళ్ళేందుకు మే మొదటి వారంలో ఇక్కడికివచ్చే సందర్భంగా కలిసిమాట్లాడగలరు. అప్పుడు ఆంధ్ర ప్లానింగ్ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు కూడా రాగలరు. (ఎ.ఎన్.ఎస్.)

పి. సి. సి. అధ్యక్షులు శ్రీ

జె.వి. నర్సింగరావుగారు యీ సాయింత్రం బయలుదేరి ఖమ్మంజిల్లా పర్యటనకు వెళ్ళారు. వారు తిరిగి 27వ తేదికి రాగలరు.

యునో పాలస్తీనా తీర్మానం అమలుకావాలి

ఆసియా ఆఫ్రికా రాజ్యాల రాజకీయ సంఘం ఏకగ్రీవ నిర్ణయం

బాండుంగ్, ఏప్రిల్ 21

పాలస్తీనా సమస్య శాంతియుత పరిష్కారాన్ని కోరుతూ నేడిక్కడ సమావేశమైన 29 ఆసియా ఆఫ్రికా రాజ్యాలు ఏకగ్రీవంగా పాలస్తీనాలోని అరబ్బులను బలపరిచాయి. బాండుంగ్ సమావేశపు రాజకీయసంఘ చర్చల్లో ఆఫ్‌గనిస్థాన్ ప్రతిపాదనపై పాలస్తీనా సమస్య చర్చింపబడింది.

సోమవారంనాడు తాను కావించిన ప్రసంగానికి విరుద్ధంగా నేడు చైనా ప్రధాని పాలస్తీనా సమస్యతో ఫారోజా సమస్యనుపోల్చి ఉపన్యసించడం ప్రతినిధులకు ఆశ్చర్యం కలిగించింది. ఫారోజా సమస్య తానసలు ప్రస్తావించనే ప్రస్తావించనని చౌఎన్‌లై ప్రసంగించిన విషయం పాఠకులకు తెలిసినదే.

ఫారోజా సమస్య విషయంలో వలె పాలస్తీనా సమస్య విషయంలో కూడా దేశాలు జోక్యం కలిగించుకున్నట్లయితే సమస్యా పరిష్కారం కష్టమేననీ లేకుంటే శాంతియుతంగా ఆ సమస్య పరిష్కరించవచ్చుననీ చౌ ఎన్ లై నేడన్నాడు.

పాలస్తీనా ప్రాంతంలో ప్రపంచ శాంతి భంగకర వాతావరణంపట్ల శ్రద్ధ చూపి తన పాలస్తీనా తీర్మానాన్ని యునో అమలు జరుపాలని కోరుతూ బాండుంగ్ సమావేశపు రాజకీయ సంఘం తీర్మానించింది.

ఈ చర్చ సందర్భంలో జెరూసలెం గ్రాండ్ ముఫ్తీహాజ్జ అమీన్ ఎల్‌హుస్సేనీ ఎమెన్ ప్రతినిధి జాజ్జిపరించివచ్చి పాలస్తీనాను గురించి తాను నేడు చౌఎన్‌లై పండిత జవహర్‌లాల్ నెహ్రూ, అబ్దెల్ జమల్ నాసిర్‌లతో సంప్రదించనున్నట్లు తెలిపాడు. ఇజ్రాయిల్ విషయంలో నెహ్రూ విధానాన్ని మార్చింది అరబ్ రాజ్యాల శ్రేయస్సు నెక్కువ సాధుభూతితో ఆయన గమనించేట్లు తాను చేయగలనని గ్రాండ్ ముఫ్తీ అన్నాడు. ఇజ్రాయిల్‌ను గుర్తించవలదనికోరేందుకాగాను పాకిస్థాన్, ఆఫ్‌గనిస్థాన్, నేపాల్ ప్రతినిధులనుకూడా కలుస్తాడు.

స్వయం నిర్ణయాధికార సిద్ధాంతామోదం

విశ్వరాజ్య సమితి చార్టరులోగల స్వయం నిర్ణయాధికార సిద్ధాంతాలను నేడు చర్చించి బాండుంగ్ సమావేశంలో 29 రాజ్యాలూ ఏకగ్రీవంగాఆమోదించాయి. తీర్మానాన్ని చౌ ఎన్ లై ప్రతిపాదించాడు. ఆఫ్‌గన్ ప్రతినిధి కొద్ది సవరణలు చేశాడు.

ఉత్తరాఫ్రికా సమస్య

నేడు రాజకీయ సంఘం ఉత్తరాఫ్రికా సమస్యనుకూడా చర్చించింది. ఈ సమస్యపై ఫ్రాన్స్‌లో తక్షణమే సంప్రదింపులు ప్రారంభం కావాలన్న ఈజిప్షియన్ తీర్మానాన్ని ఇండియా, పాకిస్థాన్, ఇండోనీషియా ప్రధానులు బలపరిచారు. ప్రత్యేకాహ్వానంపై ఉత్తరాఫ్రికా ప్రతినిధివర్గ సభ్యులు నియో దస్తూర్ పార్టీ కార్యదర్శి సాలాచెన్ యూసఫ్ (టునీషియా), అయితే లోమెడ్ (అల్జీరియా), అలెల్‌ఫస్సీ (మొరాక్కో)లుకూడా చర్చల్లో పాల్గొన్నారు.

న్యూజీనీ సమస్య పైచర్చనుకూడా యీ ప్రతినిధి, ఇండోనీషియా ప్రధాని కలిపి ప్రతిపాదించారు. ఈ సమస్యపై నివేదిక సమర్పించేందుకు 6 గురుకల ఉప సంఘం ఏర్పాటైంది.

ప్రస్తుతం అమెరికాను బలపరుస్తున్న వీటోపవర్ విధానం మార్చుటకు కారణభూతమయ్యే ఏ చర్చలకు దిగకుండా సాధారణాంశాలపై చౌఎన్‌లైతో ఫారోజా సమస్యను చర్చించేందుకు ఫిలిప్పీన్స్ ప్రతినిధి కార్లోస్ రోములాకు అధికారమివ్వబడినట్లు కూడా తెలుస్తున్నది.

అఖిల హాయిద్రాబాద్ భారతసేవక సమాజం

ఖమ్మం, ఏప్రిల్ 21

అఖిల హాయిద్రాబాద్ భారత సేవకసమాజ్ మహాసభ జూన్‌నెలలో కొత్తగూడెంలో జరుగుతుంది.

పసం వెంకట రామనరసింహారావుగారు చైర్మెన్‌గాను, బి. నారాయణరావు, ఎ. లక్ష్మీనారాయణ కార్యదర్శులుగాను ఒక ఆహ్వాన కమిటీ అవసరమైన యేర్పాట్లుచేయుటకై ఏర్పరచబడినది.

ప్రభుత్వ టీచర్సు ట్రెయినింగ్ కాలేజి వార్షికోత్సవం

22 వ తేదీ సాయింత్రం జరుగగలదు. వివిధ కార్యక్రమంతో పాటు విద్యాప్రదర్శనం కూడా ఏర్పాటైంది.

భారత-పాకిస్థాన్ సంబంధాలు

పునర్నిర్మాణం చేయబడగలవని పాక్ గృహమంత్రి

కరాచీ, ఏప్రిల్ 21

భారత పాకిస్థాన్ సంబంధాలు క్రొత్తప్రాతిపదికపై పునర్నిర్మింపబడగలవని పాకిస్థాన్ దేశీయ వ్యవహారాల మంత్రి మేజర్ జనరల్ ఇస్కందర్ మిర్జా నిన్న రాత్రి ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.

మేజర్ జనరల్ మిర్జా భారత ప్రభుత్వ విశేష వ్యవహారాల డిప్యూటి మంత్రిని కలిశారు. మనదేశాల సంబంధాలు నాగరికత ప్రాతిపదికపై పునర్నిర్మింప బడివలెనని అన్నారు.

ఉభయ దేశాల మధ్యవిరోధాలు మరియు ప్రయాణ చిక్కులను ప్రస్తావిస్తూ మిర్జా కొన్ని నిబంధనలు నవరించి ప్రయాణీకులు ఉభయ దేశాల మధ్య వస్తూ పోతుండటాన్ని సుకరం చేయాలని అన్నారు.

రెండుదేశాలమధ్య భూ రైల్వే ట్రాఫిక్‌ను ఏర్పాటుచేసి సంబంధాల బాగుచేసుకొనుటకు సంసిద్ధతను ప్రత్యక్షరూపంలో ప్రకటించ నిర్ణయించుకొనబడగలదని మిర్జా సూచించారు.

ఇండోనీషియా విచారణ కమెటి

కలకత్తానుండి నేడు సింగపూర్‌కు పయనం

కలకత్తా, ఏప్రిల్ 21

కాశ్మీర్ ప్రిన్సెస్ ప్రమాద విచారణకై ఇండోనీషియా ప్రభుత్వం ఏర్పరచిన ఐదుగురు సభ్యుల కమెటీ అధ్యక్షులు ఆర్. జె. ఇమ్మాన్, వైమానిక సిబ్బందికి చెందిన దీక్షిత్ కార్నిక్‌ల విచారించిన తర్వాత తమకు ఈ ప్రమాదానికి సంబంధించిన విలువగల సమాచారం లభ్యమైనదని తెలిపారు.

"ఈఎమాన ప్రమాదం కుండియాటు పడినవారి సాక్ష్యాన్ని సేకరించిన తర్వాత కూలిపోలిపోయి పడిఉన్న విమాన పరిశీలన ప్రమాదవిచారణ ప్రారంభ మవుతుంది. కాని ఇప్పుడే ప్రమాద కారణం అది ఇది అని అనుటకు వీలులేదు" అని అన్నారు వీరు.

ఇమ్‌మాన్ నాయకత్వమున ఈకమెటి నిన్ననే ఇక్కడికి వచ్చినది. ఇక్కడ ఇది కె. సి. పాతకేసు కలువగలదు. ఈ కమెటి నేడు సింగపూర్‌కు వెళ్ళుతున్నది. ఎయిర్ ఇండియా చీఫ్ టెక్నికల్ అడ్వైజరగు కె. జి. అప్పుస్వామి సూడా ఇది కెంబడి తీసుకొని వెళ్ళి విశ్వంసమైన ఈ విమానాన్ని పరిశీలింపగలదు.

కాశ్మీర్ ప్రిన్సెస్ విమానప్రమాదం గూర్చి బహిరంగవిచారణ భారతదేశంలోనే జరుగగలదని ఆర్. కె. ఇమ్‌మాన్ తెలిపాడు. తమకమెటి పని పూర్తి అయిన తర్వాత బహిరంగ విచారణకై ఇంకొక కమెటి ఏర్పరచబడగలదని అన్నారు వీరు.

[యు- పి- ఐ]

కరాటక రాష్ట్ర నిర్మాణం

మైసూర్ అసెంబ్లీలో సిద్దలింగయ్య వాదన

బెంగళూర్, ఏప్రిల్ 21

మైసూరు, మద్రాసు, కూర్గు మొదలగు రాష్ట్రాలలోని కన్నడభాషాప్రాంతాలన్నిటిని కలిపి ఐక్యకన్నడరాష్ట్ర నిర్మాణానికై మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్ మాజీఅధ్యక్షులు సిద్ద లింగప్ప మైసూర్ అసెంబ్లీలో తీవ్రంగా వాదించాడు.

మాజీముంత్రి ఎం. శేషాద్రి అధ్యక్షతన మైసూరుప్రభుత్వం కర్ణాటకరాష్ట్ర నిర్మాణాన్నిగూర్చి వివరాల సేకరించుటకై ఏర్పరచిన కమిటీ నివేదికను మైసూరు శాసనసభ చర్చించినది.

బొంబాయినుండి వచ్చిన కర్ణాటక ప్రతినిధివర్గం ప్రేక్షకుల గ్యాలరీనుండి తమ నివేదికపై జరిగిన చర్చను ఆసక్తితో పరిశీలించింది.

కర్ణాటక రాష్ట్ర నిర్మాణం కొరకు వాదిస్తూ సిద్దలింగయ్య రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్య జటిలమైనదని యీ సమస్యా పరిష్కారమునకై మానవత్వ, సాంస్కృతిక తదితరసంబంధాల కృషిలోనికి తీసుకొనవలెనని సూచించారు. భాషా రాష్ట్రాల సమస్య ఈనాటిది కాదనీ, గాంధీజీ హయాంలోనే కాంగ్రెస్ భాషా రాష్ట్రాల నిర్మాణానికై నిర్ణయం తీసుకొన్నదని వీరుఅన్నారు.

శ్రీ. పట్టాభిరామన్ (స్వతంత్ర) ప్రత్యేక కర్ణాటక రాష్ట్ర నిర్మాణావశ్యకతను గూర్చి వాదించారు. యిట్టి రాష్ట్రం మైసూరుకు ఇంకా ఎక్కువ ఆర్థిక సౌష్ఠవాన్ని కలుగచేయగలదని కన్నడ భాషా ప్రాంతాలలో సహజ సంపదలు కొల్లలు కొల్లలుగా కలవని అన్నారు.

ఈనివేదికపైదర్చనిన్నటితో పూర్తి కాలేదు. తిరిగి అసెంబ్లీ అనధికార దినంనాడు జరుగగలదు.

యు.పి.ఐ

అఖిలభారత సర్వీసులు

హిందీలో పరీక్షల నిర్వహణకు రాజాజీ వ్యతిరేకత

మద్రాస్, ఏప్రిల్ 21

అఖిలభారతసర్వీసులకు హిందీలో పోటీ పరీక్షల జరిపే ప్రతిపాదనను సి. రాజాగోపాలాచారిగారు తీవ్రంగా ఖండించారు. ఈ సర్వీసులకు జరిపే పరీక్షలలో హిందీకూడా ఒక సబ్జెక్టుగాఉంచితే ఉంచవచ్చునుగాని హిందీలోనే ఇవి జరుపడం అంత సముచితం కాదని హిందీనాడులు కొంత ఓరిమి నవహింపాలని వీరు కల్కి-అనువత్రికకు వ్రాసిన వ్యాసంలో అభిప్రాయపడినారు. (యు. పి. ఐ)

శనివారం నం॥ వైశాఖ బ॥ 30 అమావాస్య
రా. 7-15 అశ్విని 3-32
రా. వ. 11-42 మొ 1-3 వరకు

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 4280
1955 ఏప్రిల్ 22
శుక్రవారము

విద్యా సలహాసంఘం

హైద్రాబాద్ స్టేటు విద్యాశాఖా మాత్యులు శ్రీగోపాలరావుఎక్బోటేగారు నూతనంగా ఏర్పాటుచేసిన విద్యా సలహాసంఘ సమావేశము జరిగింది. ఈ సంఘ నియామకాన్నిగురించి మేమింతకుపూర్వమే మా నిశ్చితాభిప్రాయాన్ని వెల్లడించియున్నాము. స్థానిక పత్రికలే గాక విద్యావిషయాలలో అభిమానంగల కొందరు ప్రముఖులు, కొన్ని పార్టీల నాయకులీ సంఘ సభ్యుల నియామకాన్ని ఖండించి యున్నారు. ఈ సంఘంలో మంత్రిగారికి సలహాయిచ్చువారికన్న మంత్రిగారి అభిప్రాయాలను అనాలోచితంగాబలపరచేవారి సంఖ్యయే అధికంగా వుందని చెప్పవలెను. ఈ మధ్య విద్యామంత్రిగారు విద్యకు సంబంధించిన ప్రతి విషయంపై సందర్భాన్ని ఆలోచించకుండానే విద్యానిపుణుని వలె దీర్ఘోపన్యాసాలు గావించుట అందరూ చూస్తూనే యున్నారు. ఈ ఉపన్యాసాలు సామాన్య ప్రజలకే విసుగు జనించునవిగా నుంటున్నవి. ఉద్యోగాలలోనున్న విద్యానిపుణులీ బాధ నేవిధంగానైనా భరించవలసి వస్తూయున్నది. విద్యా సలహాసంఘంలోని అధికార సభ్యులు మంత్రిగారిని చూచి వెరచి తలయూపవలసి వస్తుంది. ఇక అనధికార సభ్యులలో అధిక సంఖ్యాకులు సలహాయివ్వగల యోగ్యత లేనివారే. అంటే సలహాలు స్కీములు అన్నియు మేధావులైన మంత్రిగారి బుర్రనుండి బయల్దేరవలసినవే. మన విద్యావిధానాన్ని మరియు రాబోవు పౌరుల విద్యావసరాలను సర్వేశ్వరుడు కాపాడుగాక!

విద్యాసలహాసంఘ ప్రథమ సమావేశాన్ని ప్రారంభిస్తూ మంత్రిగారు తాము మొదలియార్ కమిషన్ సిఫారసులననుసరించి యీసంఘనిర్మాణం గావించినామని చెప్పినారు. అనధికార సభ్యులయొక్క విద్యాయోగ్యతలను పరిశీలించినచో వీరిని నియమించి మంత్రిగారు మొదలియార్ కమిషన్ సిఫారసులను మంటగలిపివారని చెప్పవచ్చును. నూతన విధానాన్ని సృష్టించవలసిన యీ సమయములో నియమించునట్టి సభ్యులనా? అనుభవజ్ఞులైన కొందరిని తాము సభ్యులుగా నియమించజాలక పోతిమనియు, వారికి ప్రత్యేకాహ్వానాలు పంపి వారి సలహాలు పాటించబడుననియు కనికరవాక్యాలు పలికినారు. అనుభవజ్ఞులైనవారిని వదలివేస్తున్నామని తెలిసియుండియే యీ నియామకం జరిగినట్లు మంత్రిగారి వివరణల్లనే స్పష్టమౌతున్నది. కమెటీలో సభ్యులుగా లేకుండా యిచ్చే సలహాలను మంత్రిగారు పాటిస్తారని యేమినమ్మకం? ప్రథమ సమావేశంలోనే విద్యామంత్రిగారు తమ అభిప్రాయాలను స్పష్టపరచి యున్నారు. వారి ధోరణిని పరిశీలిస్తే సమస్య లిదివరకే నిర్ణయమైనట్లు స్పష్టమౌతుంది. ఇక సలహాదేనికో? మంత్రిగారి అభిప్రాయాలపై త్వరగా కమెటీ ముద్ర వేస్తే చాలు. భారతదేశంలోకెల్ల అతి స్వల్పకాలంలో కార్యక్రమాన్ని ముగించి యేకగ్రీవాభిప్రాయానికి వచ్చిన గౌరవం హైద్రాబాదు స్టేటుకు దక్కుతుంది. భూసంస్కరణల విషయములో హైద్రాబాదు స్టేటు యితరస్టేట్లకు మార్గదర్శియని ముఖ్యమంత్రిగారు పదే పదే చెప్పుకున్నట్లు విద్యాసంస్కరణలలో అదేవిధముగా మన విద్యామంత్రిగారు సగర్వంగా చెప్పుకోవచ్చును. ఆ ఘనకార్యాన్ని సాధించగానే మేమున్ను వారిని అభినందించగలము.

విద్యా సలహాసంఘ సమావేశాలలో అధ్యక్షులైన మంత్రిగారు హాజరుకానిచో విద్యాశాఖ కార్యదర్శి అధ్యక్షత వహిస్తారని తెలుస్తున్నది. అయితే ఉపాధ్యక్షులుగాలనున్న ఉప మంత్రిణి గారిని కమెటీలోనుంచితీసివేస్తే మేలు కాదా? అధ్యక్షుడు లేనప్పుడుపాధ్యక్షులు సమావేశాని కధ్యక్షత వహించుట సంప్రదాయం.అయితే యిది హైద్రాబాదు. విద్యాశాఖలో నూతన సంప్రదాయాలేర్పరచిన గౌరవము మనకే ఏలదక్కరాదు.

కనీస వేతన చట్టపు అమలు

బియ్యం, నూనె మిల్లుల యజమానుల అభ్యర్థన

వరంగల్, ఏప్రిల్ 21

ఈఉభయ వరంగల్‌జిల్లా బియ్యము మరియు నూనెమిల్లులయజమానులసమావేశం జరిగినప్పుడు కనీసవేతన చట్టపు అమలులోగల సాధక బాధకాలు చర్చింపబడినవి. ఈ చట్టం అమలులోనికి కొద్ది పెట్టుబడి పరిశ్రమలు దెబ్బతినగలదని మిల్లులు తమచట్టంక్రింద అయ్యే అదనపు వ్యయాన్ని భరించే స్థితిలో లేవని అభిప్రాయపడినవైనది.

ప్రస్తుత మార్కెటు మరియు ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం ఈ చట్టపు అమలును పునరాలోచించుకోవాలని బాయిదా వేయాలని కోరుతూ ఒక తీర్మానం చేయబడినది.

(ఎ. ఎన్. ఎస్)

కాంట్రాక్టర్లకు హెచ్చరిక

దేశక్షేమాన్ని గుర్తించకపోతే పతనం తప్పదని

గ్వాలియార్, ఏప్రిల్ 21

కాంట్రాక్టర్లు తమపద్ధతుల మార్చుకొనకపోతే వారికిసూడా జాగీర్దార్లకు జమీందార్లకు పట్టినగతే పట్టగలదని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్యామ్‌లాల్ పాండవియా హెచ్చరించాడు. ప్రయివేటు వ్యక్తులకు కాంట్రాక్టుల ఇచ్చే పద్ధతిని నిర్మూలించాలని ఇది మనము నిర్మించవలుస్తున్న సోషలిస్టు సమాజ వ్యవస్థకు సరిపడేని విధానమని ప్రజలు కోరుతున్నారు. నూతన వ్యవస్థలో తమ జీవనోపాధిని కాంట్రాక్టర్లు నిరూపించుకొనవలసి ఉన్నది.

గ్వాలియార్ కాంట్రాక్టర్ల సంస్థ వార్షిక సమావేశంలో శ్రీశ్యామ్‌లాల్ పాండవియా మాట్లాడుతూ కాంట్రాక్టర్లు స్వలాభాన్ని మాత్రమే చూచుకొనరాదని దేశ ప్రయోజనాలకు పాధాన్య మివ్వాలని అన్నారు.

(యు. పి. ఐ.)

నిజాం నవాబుచే మరొక ట్రస్టు

హయిద్రాబాద్, ఏప్రిల్ 21

నిజాంనవాబు ముస్లిం దేశాలలో తమ మత విద్యకు పొందదలుస్తున్న విద్యార్థులకై ఒక ట్రస్టును ఏర్పరచారు. దీనిట్రస్టీలు పూర్వ పి.డబ్ల్యు.డి మంత్రి నవాబ్ జైనియార్ జంగ్ బహదూర్, భారతాధ్యక్షుని పూర్వ కార్యదర్శి శివర్సలాల్.

పశ్చిమ పాకిస్థాన్ ఏకీకరణ పథకం

ఆజాద్ కాశ్మీర్ ప్రజలలో తీవ్ర వ్యతిరేకత

శ్రీనగర్, ఏప్రిల్ 21

పశ్చిమపాకిస్థాన్ ఏకీకరణ స్కీముపై ఆజాద్ కాశ్మీర్ ప్రాంత ప్రజలలో అసంతృప్తి, ఆందోళనలు వ్యాపించుచున్నవి. ఆజాద్ కాశ్మీర్ ప్రాంతంలో రోజురోజుకూ ఆర్థికదుస్థితిహెచ్చుతున్నది. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ నుండి ఇతర ప్రాంతాలకు శరణార్థులుగా ప్రజలు వెళ్ళిపోతున్నారు. ఆజాద్ కాశ్మీర్ అని చెప్పబడే ప్రాంతపువారు పలువురు యుద్ధ విరమణ రేఖనిదాటి జమ్మూకాశ్మీర్‌లకు రాదలుస్తున్నారని వచ్చినచో ఇక్కడిప్రభుత్వం వీరిని అంగీకరించునో లేదోఅని సంశయించెందుకున్నారని తెలుపబడుతున్నది.

పాకిస్థాన్‌ప్రభుత్వం పశ్చిమ పాకిస్థాన్ ఏకీకరణ స్కీముతో ఆజాద్ కాశ్మీర్‌ప్రజల పూర్తిగా మోసగించి వేసినది. ఆజాద్ కాశ్మీర్‌ను కాశ్మీయాలన్నపాకిస్థాన్‌కాంక్ష దురాశఇప్పుడు గన్నూపాన్ని చాలుస్తున్నది. పశ్చిమ పాకిస్థాన్ ఏకీకరణజరుగుటకే ఆజాద్ కాశ్మీర్ భూభాగం లాహోర్ జిల్లాలో ఒక భాగంగా మారిపోగలదు. ఇది ఆజాద్ కాశ్మీర్‌ప్రజలకు మాత్రం ఇష్టంలేదు. తియాఖతలీఖాన్ ఆజాద్ కాశ్మీర్‌ప్రజలకు ఇచ్చిన హామీకి ఈ చర్య వ్యతిరేకం. అతను ఆజాద్ కాశ్మీర్‌ను ప్రత్యేక పరిపాలనా ప్రాంతముగా నుర్తింపగలమని వాగ్దానం చేసి ఉండెను.

65మంది తెలంగాణా రాజకీయ ఖైదీలు

విడుదలకై ముఖ్యమంత్రివద్దకు కమ్యూనిస్టుపార్టీ రాయబారం

హయిద్రాబాదు, ఏప్రిల్ 21

వి.డి. దేశ్‌పాండే నాయకత్వాన కమ్యూనిస్టు ప్రతినిధివర్గ మొకటి నేడు ముఖ్యమంత్రిని హోంమంత్రిని కలసి హత్యలు దోపిడులు దొంగతనాలు మొదలగు వివిధ నేరములపై శిక్షల అనుభవిస్తున్న 65 మంది తెలంగాణా రాజకీయ ఖైదీల విడుదల చేయవలసినదిగా కోరినది.

దేశ్‌పాండే కథనాన్ని అనుసరించి ప్రభుత్వం వీరికేసుల సామ భూతి పూర్వకముగా ఆలోచించుటకు వాగ్దానం చేసినది.

దేశపాండే మంత్రులను కలసిన తర్వాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మారిన పరిస్థితులలో ఈ రాజకీయ ఖైదీల విడుదల చేయవలసిన అవశ్యకత కలదని ప్రభుత్వానికి ఈ ప్రతినిధివర్గం వివరించినదని, కమ్యూనిస్టు పార్టీ సాయుధపోరాటాన్ని విరమించుకొని తమవద్దనున్న ఆయుధాల ప్రభుత్వానికి వశపరచినదని పార్లమెంటరీ విధానములో సంపూర్ణ విశ్వాసంతో ఇప్పుడు ఈ పార్టీపనిచేస్తున్నదని వీరు సూచించారు.

ఈ అరవైఐదుమంది రాజకీయ ఖైదీలలో ముప్పదికి మరణశిక్షలు విధింపబడినవి. 28మందికి జన్మఖైదు 18మందికి 20 సంవత్సరాలఖైదు మిగతావారికి 3 నుండి 11 సంవత్సరాల వరకు జైలుశిక్షలు వేయబడినవి.

ఈ రేరేరుండి కేసులలో పట్టైనమిది మంది పోలీస్ చర్యకు పూర్వము నేరాలు చేసినవని చెప్పబడుతున్నవని మూడు కేసులుపోలీసు చర్యకు పూర్వము విద్యార్థులు స్వాతంత్ర్య పోరాటములో పాల్గొనడానికి సంబంధించినవని 5 గురు 50 ఏండ్లకుపైబడిన వారు ఉన్నారని ఎనమిదిమంది వివిధ వ్యాధులతో బాధపడుతున్నారని దేశపాండే తెలిపారు.

(యు. పి. ఐ.)

నిజాం నవాబుచే మరొక ట్రస్టు

హయిద్రాబాద్, ఏప్రిల్ 21

నిజాంనవాబు ముస్లిం దేశాలలో తమ మత విద్యకు పొందదలుస్తున్న విద్యార్థులకై ఒక ట్రస్టును ఏర్పరచారు. దీనిట్రస్టీలు పూర్వ పి.డబ్ల్యు.డి మంత్రి నవాబ్ జైనియార్ జంగ్ బహదూర్, భారతాధ్యక్షుని పూర్వ కార్యదర్శి శివర్సలాల్.

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

వివిధ కమిటీల ఎన్నిక

సికింద్రాబాద్, ఏప్రిలు 21

నూతన మేయర్ ఎ. రంగపాండు అధ్యక్షతన సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నేడు సమావేశమై వివిధ కమిటీలకు ఎన్నుకొన్నది.

కాంగ్రెస్ మునిసిపల్ పార్టీ తన మెజారిటీని ఊరకగానే కాంగ్రెసేతర కార్పొరేటర్లకు ఈమునిసిపల్ కమిటీలతో తనస్థానాల ఇచ్చుటలేదని శ్రీ. ఈశ్వరీబాయి ఆక్షేపణను తెలిపినది. ఈమె ఆక్షేపణకు ఒక కార్పొరేటర్ ఈకమిటీలకు కాంగ్రెసేతర సభ్యులు కూడా ఎన్నుకొనబడుతున్నారు కదా అని అన్నాడు.

అలాట్‌మెంట్ మరియు అసెస్‌మెంట్ కమిటీకి మల్లికార్జునరావుపేరు ప్రతిపాదింపబడగా ఈకమిటీ చాలా అవసరమైనదిగా ఏర్పరచబడుతున్నదని అందువలన తాను దీని సభ్యత్వాన్ని స్వీకరింపనని అన్నాడు. కార్పొరేటర్లలో అధిక సంఖ్యాకులు ఈకమిటీల ఎన్నికను బలపరచాలని కుదరక అంగీకరించారు.

హెల్తు మరియు లైసెన్సు కమిటీకి సభ్యురాలినిగా యెన్నుకొనబడటానికి శ్రీమతి ఈశ్వరీ బాయి వ్యతిరేకముగా తెలుపలేదు. ఆక్షేపణ తెలుపుకూ సభనుండి వెళ్ళిపోయి తిరిగి వచ్చినది.

(ఎ.ఎన్.ఎస్)

పాక్ రాజ్యాంగ పరిషత్తు

పునర్నిర్మాణమే వాంఛనీయమని భాషానీ

కలకత్తా, ఏప్రిల్ 21

దామాషా ప్రాతినిధ్యం ప్రత్యక్ష ఎన్నిక ప్రాతిపదికపై రద్దుచేయబడిన రాజ్యాంగ పరిషత్తును పునర్నిర్మించాలిగాని రాజ్యాంగ రచనా సమావేశాన్ని విస్తరించేయడం కూడదని తూర్పుపాకిస్థాన్ అవామీలీగ్ నాయకుడు మౌలానాఅబ్దుల్ హమీద్‌ఖాన్ భాషానీ నేడు యిక్కడ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.

దీనికి ముందుగా తూర్పుపాకిస్థాన్‌లో పార్లమెంటరీ ప్రభుత్వం పునరుద్ధరింపబడాలని రాజకీయ ఖైదీలనందరినీ విడుదల చేయాలని భాషానీగారు.

తూర్పు పాకిస్థాన్‌లో గవర్నర్ పరిపాలన ఏర్పరచబడిన దాదిగా పాకిస్థాన్‌లో ఇతరప్రవేశం నిషేధింపబడినందున స్వదేశాన్ని వీడివుంటున్న ఈ పాకు నాయకుడు ప్రత్యక్ష ఎన్నికలు జరుగాలని పశ్చిమ పాకిస్థాన్‌శాసనసభలకు జరిగిన ఎన్నికలలో చాలా అక్రమాలు అవకతవకలు జరిగినవి కావున ఆ ప్రతినిధులు వాస్తవ ప్రజాప్రతినిధులు కాబోరని ప్రకటించారు.

ఈ వాంఛితాలు పూర్తిచేయబడకపోయిన కష్టించి సంపాదించిన స్వాతంత్ర్యాన్ని వమ్ముచేసి పాకిస్థాన్‌ను రాజకీయంలో విద్వేషములో విద్వేషాలతో నింపివేసిన బాధ్యత ప్రస్తుతం ప్రభుత్వాన్ని చేజిక్కించుకొని ఆటలాడుకున్న వారియ కులపై ఉండగలదని అన్నారు భాషాని.

(యు. పి. ఐ)

కరీంనగర్ జిల్లాలో పంచాయత్ ఎన్నికలు

హయిద్రాబాద్, ఏప్రిల్ 21

కరీంనగర్ తాలూకాలోని 12 గ్రామాలకు సంబంధించిన పంచాయత్ ఎన్నికల్లో 98 సీట్లకు 64 సీట్లు కాంగ్రెస్ పోటీలేకుండా గెల్చుకుంది. పి. ఎస్. పి. కి 4 స్వతంత్రులకు 2 కమ్యూనిస్టులకు 1 సీటు లభించాయి. మరి 27 సీట్లకు పోటీ వచ్చేవారంలో జరుగుతుంది. (ఎ-ఎన్-ఎస్)

శ్రీ కృష్ణస్వామి ముదిరాజుగారు

ఇటీవల 1955-56 సం॥ కొరకు మునిసిపల్ కార్పొరేషను (హైద్రాబాదు పురపాలక సంఘము) జాతర జరిపిన ఎన్నికలలో, శ్రీ కృష్ణస్వామి ముదిరాజుగారు డిప్టీ మేయరుగా ఎన్నుకొనబడుట చాల సంతోష ప్రదమైన యంశము.

శ్రీ ముదిరాజుగారు, హైదరాబాదులోని ఆంధ్రులలో చాల ప్రాత సంఘసేవా పరాయణుడు నేటికి 35 సంవత్సరములకు పూర్వము వీరు, ఆకౌంటెంటు జనరలు కార్యాలయములో నున్న తమ ప్రభుత్వోద్యోగమును వదలుకొని ప్రజాహిత కార్యములలో ప్రవేశించి యుండిరి. వీరు స్వజనులన్నులలో విద్యాభివృద్ధికొరకు ముదిరాజు విద్యార్థి సంఘమును స్థాపించి, వార్షిక సమావేశములను దసరా పండుగ మరునాడు జరుపుచుండిరి. హిందీభాషయందు వీరికుండిన అభిమానము నసరించి ఒక హిందీ గ్రంథాలయమును స్థాపించి దానికొరకును, హిందీబాషలో వారివలన నెలకొల్పబడిన హిందీ బాలికా పాఠశాల యభ్యుదయము కొరకు చాలపాటుపడి, దానికి గాంధీ మహాత్ముని సందర్శన భాగ్యముకలిగింది యుండుట నాకు స్వయముగా జ్ఞాపకమున్నది.

ఆంధ్రోద్యమముయొక్క ఆరంభదశలో, నూర్యాపేటయందు జరిగిన గొప్పసభలకు వీరువచ్చి చేసిన సేవ ప్రశంసారహము. తరువాతను వారి విషయమున అభిమానము కలిగియుండిరి. చంద్రకాంత ముద్రణాలయమును స్థాపించి దానిద్వారా పిక్టోరియల్ హైదరాబాదు, అను పేరున ఇంగ్లీషులో ఒక విజ్ఞానకోశము చిత్రపటములతో ప్రకటించి గొప్పపని నిర్వహించిరి. ఇంచుమించు రెండేండ్ల క్రింద వీరు ఉర్దూ భాషలో, హైదరాబాదు రాజ్యపు ప్రజాహిత ఉద్యమముల సంగ్రహ చరిత్రము ప్రకటించియుండిరి. ఇది ఎంతయు ఉపయోగకరమైనదని చెప్పక తప్పదు.

మునిసిపల్ వ్యవహారములందు వీరికి గుంటి యనుభవము, విజ్ఞానముకలదు. వీరు పూర్వపు మునిసిపల్ చట్టముప్రకారము సభ్యులుగా ఎన్నుకొనబడి పండ్లకొలది సేవయొనర్చి కొంతకాలము దానికి ఉపాధ్యక్షులుగా పనిచేసిరి. ఆ కాలమున మునిసిపల్ కార్పొరేషనుకు ఇప్పటివలె అధికారములు లేవు అధ్యక్షులు ప్రభుత్వపుమంత్రియే యుండవలెనను నిర్బంధముండుటవలన వీరు ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనబడి అధ్యక్షుల కార్యములు సమానమావేశములలో నెరవేర్చుచుండిరి. మునిసిపల్ కార్యములందు వీరికి అత్యంత ఆదరము, వయస్సునకు తగిన గొప్పఅనుభవమును చెప్పదగినవై యున్నవి.

ఇట్టి అనుభవశాలికి డిప్టీమేయరు పదవి, ఈ సారి, దొరికినది! ఇందునకు వీరు అభినందనీయులు: వీరిసేవ క్రొత్త కార్పొరేషనుయొక్క ఈ అయిదవ సంవత్సరమున నగరవాసులకు లాభప్రదముగా నుండునట్లు దైవమనుగ్రహించుగాక!

(ఒక హితైషి)

దీర్ఘజీవితాన్ని గూర్చి అన్వేషణ

ఒక అమెరికన్ సంస్థచే ముదునలుల గాలింపు

షిల్లాంగ్, ఏప్రిల్ 21

ఒక అమెరికన్ సంస్థ ప్రపంచంలోని 25 మంది అధిక వయస్కులగల వారికై అన్వేషిస్తున్నది. వీరు దీర్ఘకాలం జీవించగలిగి ఉండటానికి గల కారణాల ఈసంస్థ తెలుసుకొనగలదు. ఇది ఏరుకున్నవారు నూరు సంవత్సరములకు పైబడి ఉండాలి. ఇట్టివారు ప్రపంచపు వివిధ భాగాలనుండి ఏరబడుతారు.

అస్సాం ప్రభుత్వం ఈ సమావేశాన్ని పెల్లడిచేస్తూ, ఆరోగ్యాన్ని బలాన్ని దీర్ఘజీవితాన్ని వీరు ఎలా కలిగిఉన్నారో కనుగొనడమే ఈ సంస్థ లక్ష్యమని వీరి శారీరక మానసిక పరిస్థితులు నడవడికలు పరిశీలింపబడగలవని ఎక్స్‌రే తీయబడగలదని తెలుపుతున్నది. ఈ 25 మందికి ఈ అమెరికన్ సంస్థ తమ దేశమునకు రానుపోను ఖర్చుల ఇస్తుంది. వీరికెంటు రక్షణకు ఉండే వారి ఖర్చులుకూడా భరించుకుంది. (యు-పి-ఐ)

భూదాన కార్యకర్తల శిక్షణ శిబిరం

శ్రీ ఆచార్య వినోబాభావే సందేశం

హయిద్రాబాద్, ఏప్రిల్ 21

ఇక్కడికి ఇరవై మైళ్ళ దూరంలోగల ఇబ్రాహింపట్టణం తాలూకా మెడ్‌పల్లిలో ప్రారంభించబడిన భూదాన కార్యకర్తల శిక్షణ శిబిరానికి ఆచార్య వినోబాభావే తూడిగుడ సందేశాన్ని పంపారు.

"భూదాన ఉద్యమం తెలంగాణాలోనే ప్రారంభమైనది. అందువల్ల పూర్తి భారతదేశం తెలంగాణావుండి అధికంగాఆశిస్తున్నది. తెలంగాణాలో భూదాన KOK ఎలా ప్రవహించుట మొదలుపెట్టినదో ప్రారంభమైనదో దేశమంతటా కథలుగా చెప్పుకొనబడుతున్నది. తెలంగాణాలో చేయబడిన తపస్సు పెరిగి పెద్దదై మహావృక్షంగా కాగలదని నాదృఢవిశ్వాసం. ఇప్పుడు నడుపబడుతున్న శిక్షణ శిబిరంలో ఈ ఉద్యమమునకు సంబంధించిన అన్ని విషయముల క్షుణ్ణంగా చర్చించుకొనవలెను. 'ప్రజలంతా తెలంగాణాలో భూదాన్లనాన్ని తెచ్చుటకు నిర్ణయించుకొనవలెను. ఒక సరియైన కార్యక్రమాన్ని సిద్ధంచేసుకొనవలెను. దామోదర్ నాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అతను నాఅభిప్రాయాలు మీముందు ఉంచుతాడు. ఇంతకన్న సుదీర్ఘ సందేశాన్ని పంపవలసిన అవసరం లేదు, (యు-పి-ఐ)

నిజాం 5 కోట్ల ధర్మనిధి

సహాయమునకై మూడు వేల దరఖాస్తుల రాక

హయిద్రాబాదు: ఏప్రిల్ 21

నిజాం యొక్క ఐదుకోట్ల ధర్మనిధి నుండి ఆర్థిక సహాయానికై మూడువేల దరఖాస్తులు చేరినవి. యీ నిధి గత సంవత్సరం ఏర్పరచవలసిఉండెను. దీని నుండి అవసరమున్న బీదప్రజలకు సంస్థలకు ఆర్థిక సహాయము ఇవ్వబడగలదు ట్రస్టీలు తమనిధిపెట్టుబడులపై ఈసంవత్సరం రు. 15 లక్షలు ఆదాయంరాగలదని ఆశిస్తున్నారు. ఇది ధర్మముగా ఇచ్చుటకైనియోగింపబడగలదు. వచ్చిన దరఖాస్తులు పరిశీలింపబడు చున్నవి. ఈ ఐదుకోట్లనిధి ట్రస్టీలు బి.పి. మీనన్ శివర్సలాల్, నవాబు జైనియార్జంగ్ బహద్దర్,

భూమి లెక్కలవని

మరొక సంవత్సరంవరకు పొడిగింపు

హైద్రాబాద్, ఏప్రిల్ 21

హైద్రాబాద్ రాష్ట్రంలో భూమి లెక్కలవని ఇంకొక సంవత్సరంఅనగా 1956 మార్చి అఖరువరకు నిర్వహింపబడుతుంది.

తాలూకా కమిషనర్‌లకాలం 1955 అక్టోబర్ వరకు పొడిగింపబడినది.

లేఖావళి

తెనుగుకు ప్రాధాన్యం కల్పించండి

ఆర్యా

తాము మనభాషల విషయమై చేయుచున్న కృషిని పురస్కరించుకొని ఈ దినపత్రికలో సూచింపబడిన కాలికలవిద్యకు సంబంధించిన కొన్నిచిక్కులను తమకు నివేదించుకొనుచున్నాను. వీనినిగూర్చి కొంచెము శ్రద్ధవహించవలయునని నాప్రార్థన.

ఈ 5, 6 సంవత్సరములనుండి మన ప్రాంతీయ భాషలకు పాఠశాలలలో కొంతగౌరవము లభించినది. కాని, నికింద్రాబాద్ నగరమందలి కొన్ని బడులలో తెనుగుబోధించుట కవకాశము లేకపోవుట శోచనీయము.ఇక్కడ సెంటాన్సు ఇంగ్లీషు హైస్కూలు ఉన్నది. ఇది మంచిపేరుకల కాలికా పాఠశాల అన్నివిషయములను కూడ నాగానున్నది కాని 'తెనుగుభాషకు మాత్రము శూన్యము లేదు. నికింద్రాబాదు ముఖ్యముగా తెనుగువట్టణము ఇతర భాషలవారున్నను ఆంధ్రుల సంఖ్య యేహెచ్చు. అయినను పైపాఠశాలలో తెనుగుచెప్పరు సరికదా! చిన్న తరగతులందు పైకము హిందీ నిర్బంధముగా నున్నది. గణితము, దేశచరిత్ర, భూగోళము ఇత్యాది వన్నియును ఆంగ్లంలో బోధింపబడును. "రెండవభాష [సెకండులాంగ్వేజి] స్థానమందు,హిందీకి బదులుగా ఆంధ్రమున్నయెడల, తెనుగుపిల్లలు మాతృభాషకు దూరమైపోరు. మరియొక విషయమును గమనింపదగినది ఈ మార్చురాని యెడల, ముందుముందు ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు విద్యాశాఖలోని ఉద్యోగములకు యత్నించినచో వీరికి ప్రాంతీయ భాషరాని కారణముచే ఉద్యోగమునకర్హత లేదని నిరాకరింపబడుదురు. ఈ పరిస్థితులను పరిశీలించి ఆంధ్రబాలికలు హిందీకి బదులుగా ఆంధ్రము చదువుటకు తగిన ఏర్పాటులను ఈ పాఠశాలలో చేయవలసినదని ప్రభుత్వమువారికి మనవి చేసికొనుచున్నాము.

ఒకవేళ హిందీకి బదులుగా సంస్కృతమున్నను కొంతమేలేయని భావింపగలము. కాని, ప్రాథమిక తరగతులందు తెనుగువిధిగా నుండవలెను. పైతరగతులకు వచ్చినతర్వాత, సంస్కృతమందభిరుచి కలవారు, తెనుగునకు బదులు దానిని చదువవచ్చును. గీర్వాణమందు ప్రవేశము కుదిరినచో ఆంధ్రములో వ్రాయుటయు చదువుటయు యెక్కువ కష్టమైన పనికాదు. ఆంధ్ర బాలబాలికలకు తెనుగక్షరములు రాకముందే హిందీని బలవంతముగా నేర్పుట అన్యాయము. మనపిల్లలు హిందీనేర్పుట కంతలోంకర లేదనియు వారవసరమును బట్టి క్రియముగా నాభాషను నేర్చుకొనవచ్చుననియుతూర్పుంటుంది. ఇట్లు

"భాషాభిమాని"

నికింద్రాబాదు, | 20-4- 1955

తూర్పు బెంగాల్‌లో పార్లమెంటరీ ప్రభుత్వం

మూడువారాలలో పునరుద్ధరింపబడగలదని హామీ

కరాచి, ఏప్రిల్ 21

మూడువారాలలోగా తూర్పు బెంగాల్‌లో పార్లమెంటరీ ప్రభుత్వం పునరుద్ధరింపబడగలదని కేంద్రన్యాయమంత్రి సుహ్రవర్దీ నేడు హామీ ఇచ్చారు.

హెచ్.ఎస్. సుహ్రవర్దీని ధీరేంద్రనాథదత్ నాయకత్వాన యునైటెడ్ ప్రోగ్రెసివ్ పార్లమెంటరీపార్టీ కలిసి తూర్పు పాకిస్థాన్ లో పార్లమెంటరీ ప్రభుత్వాన్

నీలకంఠ

[హిందీ]

ఇండియా ప్రఖ్యాత రచయిత

కృష్ణచందర్ మరియు ఝూటేఖాబ్

[ఉరుదు]

పేరొందిన హాస్యనటులచే

రచన: షౌకత్ థాణ్వి.

తా: ఫరీదా అండ్ వసీమ్, షమ్సునాహిద్, ప్రేమి, మాధురు హసిమ్, గోపాల్, అలి, అల్ మజిద్, గాస్ బెరంగబాది, మరియు మోహన్ సిన్హా.

ఖ్వాలి

ప్రఖ్యాత ఆర్టిస్టులచే

ఫరీద, వసీమ్, అండ్ పార్టి

డ్యాన్స

గోపాల్ రాజ్ భట్

బ్యాక్‌గ్రౌండు, ఆర్కెస్ట్రాల్ మ్యూజిక్‌తో

1955 ఏప్రిల్ 23వ తేది శనివారము సా॥ 6-30 గం॥

మరియు

1955 ఏప్రిల్ 24వ తేది ఆదివారము

స్త్రీలకు మాత్రమే.

లేడి హైదరి క్లబ్

బషీర్ బాగ్ హైద్రాబాద్.

ప్రవేశరుసుము:- రు. 5/-, 3/-, 2/-, 1/-

ది. రఫీఅహమద్ కిద్వాయ్ మెమోరి

యల్ ఫండ్ సహాయార్థము

ది. ఇండియన్ ఆర్టు సొసైటి వారి కానుక

దర్శకత్వము:- గాస్ మొయినుద్దీన్ నమద్ అండ్ ప్రేమి

నేటిరాత్రి 7 వ వారం నేటిరాత్రి

పక్షిరాజా స్టూడియోవారి

'ఆజాద్'

తారలు:- దిలీప్‌కుమార్, మీనాకుమారి, ఓంప్రకాశ్;

ప్రభాత్ హయ్యద్రాబాదు ప్లాజా సికింద్రాబాద్

Cima. రాజశ్రీ రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి

3 వ సంయుక్త వారము

గురుదత్ వారి

మిస్టర్ అండ్ మిసెస్

"55"

తారలు: మధుబాల, గురుదత్, లలితాపవార్.

ఒకే పర్యాయము:

ప్యాలెస్ హయ్యద్రాబాదు. మనోహర్ సికింద్రాబాదు.

హేమలీల పిక్చర్స్ 66/2 గాంధినగర్ బెంగుళూరు.

Trupix.

మీకు తెలియునా?

1. ఇండియాలో ఉక్కు ఉత్పత్తి 1954-55 వ సంవత్సరంలో కొత్తప్రమాణాలను అధిగమించింది.

అ. 8 న్నరలక్షల టన్నుల మేలి ఉక్కు ఆ. 10 లక్షల టన్నుల మేలిఉక్కు ఇ. 12 న్నర లక్షల టన్నుల మేలిఉక్కు 2. 1954-55 వ సంవత్సరంలో ఉత్పత్తి చేయబడినఖాదీ విలువ నిరుటిదానికంటె రెట్టింపు. 1954-55 సంవత్సరంలో ఉత్పత్తి విలువ రూ॥

అ. 2 కోట్ల రూపాయలు ఆ. 3 కోట్లరూపాయలు ఇ. 4 కోట్లరూపాయలు 3. 1954 వ సంవత్సరములో ఇండియానుంచి మొత్తం దిగుమతి అయిన తేయాకువిలువ.

అ. 3000 లక్షల పౌనులు, ఆ. 4000 లక్షల పౌనులు, ఇ. 4500లక్షల పౌనులు, 4. కరెన్సీ కాగితాలకోసం విదేశాలమీద ఆధారపడకుండా భారత ప్రభుత్వం నిర్మించనున్న సెక్యూరిటీ పేపరుమిల్లు స్థాపన వ్యయం. అ. 2 న్నర కోట్ల రూపాయలు, ఆ.3కోట్ల రూపాయలు, ఇ. 3 న్నరకోట్లరూపాయలు. 5. 1954లో దేశీయబట్టఉత్పత్తి. అ. 13,000 లక్షల గజాలు, ఆ 13,400 లక్షల గజాలు, ఇ. 14,000 లక్షల గజాలు.

జవాబులు:- 1. (ఇ) 2. [అ] 3. [ఇ] 4. (అ) 5. [అ].

బంగారం, ముడిఇనుము ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

లోకసభలో ఇటీవల సమాజ సంక్షేమ శాఖమంత్రి శ్రీ కె. డి. మాలవ్యా, శ్రీ లక్ష్మణ్‌సింగ్ చరక్ వేసిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ, 1954 లో ఇండియాలో సుమారు 240,794 ఔన్సుల బంగారమున్నూ, 3,733,719 టన్నుల ముడి ఇనుమున్నూ ఉత్పత్తిఅయిందని చెల్లడించారు.

ఒరిస్సాలో బౌద్ ప్రాంతములో నీలల్పాణీ డాక్ బంగళాకు ఆగ్నేయంగా అరమైలు దూరములో వున్న సునకేనియా పర్వతములో సుమారుగా 300 అడుగులు 50 అడుగులు పరిమాణంగల తక్కువరకం మాంగనీసు ఖనిజం నిధి ఒకటి కనుగొనబడిందని శ్రీ రఘునాథ్‌సింగ్ గారు వేసిన ఒక ప్రశ్నకు జవాబుగా ఆయన చెల్లడించారు. అయితే నికరంగా ఎంత మాంగనీస్ ఖనిజం యీ ప్రాంతములో దొరికేదీ ఇంకా నిర్ధారణ కాలేదనీ, భూగర్భ పరిశోధక శాఖవారి వర్తమాన సంవత్సర కార్యక్రమాలలో భాగంగా ఇందుకు సంబంధించిన పర్యాప్తులు యీ సంవత్సరమే జరుగుతాయనీ, శ్రీమాలవ్యాగారి ప్రకటన తెలుపుతున్నది.

వయోజనులకై ఫిల్ములు

హయ్యద్రాబాద్, ఏప్రిల్ 21

ఇక్కడి యునైటెడ్ స్టేట్సు సమాచార్ సంస్థాలయంలో వయోజనులకై ఈనెల 26 వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు ఆకర్షణీయములైన ఫిల్ములు ప్రదర్శింపబడగలవు. లైబ్రరీకి అంతా వెళ్ళి ఈ ఫిల్ముల చూడవచ్చును. ఆసక్తిగలవారు ఉదయం 11 నుండి 7 గంటలలోగా ఆహ్వానాలను లైబ్రరీ నుండి పొందవచ్చును.

(యు. పి. ఐ.)

పి. ఎస్. పి నుండి రాజీనామాలు

నవసమాజ సృష్టికిఅది సమర్థం కాదను తలంపు

నాగపూర్, ఏప్రిల్ 20

పార్లమెంటులో ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ మహాలాల్ జగిడీ తురి 8 మంది కార్యకర్తలతోపాటు పి-ఎస్-పి- ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

గత కొంతేళ్ళుగా పి ఎస్.పి. అగ్రనాయకుల్లోగల అభిప్రాయ భేదాల వల్ల దేశంలో ప్రజాస్వామ్య సాత్యవాద సమాజసృష్టికి పి.ఎస్.పి. సమర్థవంతంకాదని స్పష్టమైనట్లు శ్రీ మహన్ లాల్ తన రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. [యు.పి-ఐ]

చప్రాసీల సంఘం

ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పణ

హయ్యద్రాబాదు, ఏప్రిల్ 21

అఖిల హయ్యద్రాబాద్ చప్రాసీల సంఘ శాఖాధ్యక్షులు జి. రామస్వామి కార్యదర్శి మహాబూద్దీన్‌ల నాయకత్వంలో ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారిని మాజీముఖ్యమంత్రి బి. బి. రాజూగారు కలిశారు.

కార్మికశాఖ ఈ సంఘాన్ని రిజిష్టరు చేయడములో ఆలస్యాన్ని చేస్తున్నందుకు ముఖ్యమంత్రి విచారాన్ని తెలిపారని ఈ యూనియన్ నడుపించిన మెమొరాండములోని విషయాల చర్చించారని తెలుస్తున్నది. చప్రాసీలు మరియు ప్రభుత్వ నౌకరవర్గతి ఉద్యోగుల ఆర్థిక దుస్థితి గూ ముఖ్యమంత్రి ఆసక్తితో విన్నారు. తాము చేయగలిగిన సహాయాన్ని చేయుటకు హామీ ఇచ్చారు.

వరిసర రాష్ట్రాలలో చప్రాసీలకు గల వేతనాల దృష్ట్యా ఇక్కడి చప్రాసీల వేతనాలు సవరించుటకు ముఖ్యమంత్రి ఆలోచిరవగల మన్నారు.

[ఎ. ఎన్. ఎస్.]

స్వాతంత్ర్య గాథల చిత్రణ

పార్లమెంటుభవనపు గోడలపై

కొత్తఢిల్లి, ఏప్రిల్ 21

దేశపు జాతీయ చరిత్రను స్వాతంత్ర్యసమర గాథను తెలిపే చిత్రాలు భారత పార్లమెంటుభవనపుగోడలపై రచించుటకు ఒక పథకము ఆమోదింపబడినదని తెలుస్తున్నది. దీనిని అనుసరించి పార్లమెంటు భవనములు ఈ చిత్రములచే శోభాయమానము చేయబడగలవు. (యు. పి. ఐ.)

ఆరు రెస్టారెంట్ల మూసివేత

సికింద్రాబాద్, ఏప్రిల్ 21

సికింద్రాబాద్ డివిజన్‌పైగలఆరు రైల్వే స్టేషన్‌లలోఉన్న రెస్టారెంట్లు మూసివేయ బడినవి. ఇవి పాశ్చాత్య పద్ధతిలో నడుపబడుచున్న రెస్టారెంట్లు వీటికి మారుగా ప్రయాణీకుల అవసరముల నెజటేరియన్‌నాన్ వెజిటేరియన్ రిఫ్రెషుమెంట్‌రూములు తీర్చగలవు.

[ఎ- ఎన్- ఎస్]

తూర్పు ఆఫ్రికాకు గోవా సత్యాగ్రహులు

32 మంది పంపబడుట

బెల్గాం, ఏప్రిల్ 21

అగౌడ్‌నుండి 32 మంది రాజకీయ నిర్బంధితులను పోర్చుగీసు ప్రభుత్వం పోర్చుగీసు తూర్పుఆఫ్రికాలోనిలారెంకోకు పంపినదని తెలుస్తున్నది. ఈ ఖయిదీలను తీసుకొని గోవడోలిస్పోఅను నౌక 17 వ తేది రాత్రి మార్మగోవానుండి బయలుదేరింది.

అగౌడ్‌నుండి స్టీమర్ మీదికి మూడు లారీలలో ఖయిదీలు తీసుకొనివెళ్ళబడినారు. యు-పి-ఐ-

.....

నేపాల్ నుండి ఆహార ధాన్యాలు

ఇంతవరకు గల నిషేధం తొలగింపు

ఖట్మండూ, ఏప్రిల్ 21

తూర్పు నేపాల్‌నుండి భారతదేశానికి ఆహార ధాన్యాల ఎగుమతిని నిషేధిస్తూ ఇంతకుక్రితం చేసిన ఉత్తర్వును నేపాల్ ప్రభుత్వం ఉపసంహరించినది. ఇప్పుడు నేపాల్‌యొక్క ఈజిల్లాలలో ఆహార పరిస్థితి బాగుపడినదని అందువల్ల ఇట్టి చర్య తీసుకొనబడినదని నేపాలు ప్రభుత్వం కారణాన్ని వివరిస్తున్నది. (యు.పి.ఐ.)

గోవా సమస్య

ఆసియానమస్యగా గుర్తింపబడాలని పీటర్ ఆల్వార్స్

బెల్గాం, ఏప్రిల్ 21

గోవా స్వాతంత్ర్య పోరాటంద్వారా తీవ్రతనుబట్టి ఇక స్థానిక ఉద్యమంగా కాక ఆసియా సమస్యలలో ఒకటిగా గుర్తింపబడవలెనని గోవా జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పీటర్ ఆల్వార్స్ తెలుపుతున్నారు.

ఇకను ఇంకా ఇలా తెలిపారు:— దాదాపు ఒక సంవత్సరమైనది. గోవా ప్రజలను వారి విముక్తికై ఇతరుల సహాయాన్ని ఆశించక స్వయంగా స్వాతంత్ర్య పోరాటాన్ని నడుపుమని సలహాఇచ్చి. గోవాస్వాతంత్ర్యంపోరాటం వాస్తవమైనదని స్థానిక ప్రజలే స్వాతంత్ర్యకాంక్షను కలిగిఉద్యమాన్ని నడుపుతున్నారని ఋజువు అయినది. ఇది ఒక స్థానిక సమస్యగా కాక ఆసియా ఆఫ్రికా రాజ్యాలు పెద్దసమస్యగా గుర్తించి దీని పరిష్కారానికి పూనుకొనవలెను.

(యు- పి- ఐ)

ప్రెస్‌కమిషన్ నివేదిక

లోకసభ ప్రస్తుత సమావేశంలో చర్చకు రాదు

కొత్తఢిల్లి, ఏప్రిల్ 21

రాజ్యసభలో ఏప్రిల్ 28, 29 లలో ప్రెస్‌కమిషన్ నివేదికపై ఏడు గంటల చర్చ జరుగనున్నప్పటికి లోకసభ ప్రస్తుత సమావేశములో ఈ నివేదిక చర్చింపబడే అవకాశం కన్పించుటలేదని తలపబడుతున్నది.

లోకసభ సమావేశపు మిగతా రోజుల కార్యక్రమం స్పీకర్‌చే చెల్లడింప బడినదికాని అందు ఈ రిపోర్టుపై చర్చ జరుగగలదన్న ప్రస్తావన లేదు.

[యు. పి. ఐ]

ఆయుర్వేద విద్యార్థుల బాయ్‌కాట్

నాగపూర్, ఏప్రిల్ 21

ఆత్రేయపూర్ ప్రభుత్వ ఆయుర్వేద పాఠశాల వార్షిక పరీక్షలలో ఒక్కరు తప్ప మొత్తం విద్యార్థులు కూర్చొనడానికి నిరాకరించి బాయ్‌కాట్ చేశారు.

విద్యార్థులు పరీక్షల వాయిదా వేసి కొంత వ్యవధి ఇవ్వవలసినదిగా కోరగా ప్రభుత్వం అందుకు అంగీకరింపలేదు.

చంద్రశాంతరావు గాడ్సే

హయ్యద్రాబాద్, ఏప్రిల్ 20

హోం సెక్రటరీ చంద్రశాంతరావు గాడ్సే హైకోర్టుజడ్జీగా నియమింపబడినారన్న వార్త సత్యదూరమైనదని నేడు అధికారముగా తెలుపబడినది.

రాజ్యాంగ సవరణ

పరిశ్రమల అభివృద్ధికి ఆటంకంగా ఉన్నదని శ్రీవాడియా

బొంబాయి, ఏప్రిల్ 21

బొంబాయి మిల్లు యజమానుల సంఘ అధ్యక్షులు ఎన్. వాడియా రాజ్యాంగానికి ఇటీవల చేయబడుతున్న సవరణ చాలా ప్రమాదకరమైనదని ఇక్కడ తెలిపారు.

మిల్లు యజమానుల సంఘ వార్షిక సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహిస్తూ మీరు ప్రస్తుతి ప్రభుత్వం యీ అధికారాల చాలా జాగ్రత్తగా ఉపయోగించుకొనగలదని అంతా భావించడం సరియైనదయినప్పటికి మన ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయుటకు దీనిని భవిష్యత్తులో రాగల ప్రభుత్వం ఉపయోగించుకొనే అవకాశమున్నదని సూచించారు.

ఇది అస్తిమితత్వాన్ని అధికంచేస్తున్నందున పెట్టుబడి పెట్టడానికి ముందు వచ్చేవారిసంఖ్య ఇంకా తగ్గిపోగలదు. అందువల్ల ప్రజాపేటు రంగంలో అభివృద్ధి తుందగించగలదు. విదేశాలనుండి వచ్చే సహాయం కూడా అంతగా లభించదు ప్రయోజనం మరియు ప్రభుత్వ పరిశ్రమల మధ్య సహకారం అధికంగాఉండాలి. ప్రభుత్వం ఇందుకై ఒక మధ్యవర్తిత్వ సంఘాన్ని ఏర్పరచడం కూడుండగలదు." అని అన్నారు.

పిడబ్ల్యుడిఉద్యోగుల నేర విచారణ

హయ్యద్రాబాద్, ఏప్రిల్ 21

హయ్యద్రాబాద్ జిల్లా పరిశోధక శాఖ ఐ. పి. సి. 409, 420, 471, 477 సెక్షన్‌ల అనుసరించి ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఒక అసిస్టెంట్ ఇంజనీర్ ఒక అకౌంటెంట్ మరి 15 మంది ఉద్యోగులు (పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్)పై చేయబడిన కొన్ని ఆరోపణల విచారిస్తున్నది.

వీరంతా కొన్ని తప్పుడు బిల్లుల జతకట్టి 1954 ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ డబ్బును రాబట్టారని తెలిసినది. (యు-పి-ఐ)

రేడియో

హైదరాబాద్

శనివారం ఏప్రిల్ 23

(411.0 మీటర్లు 730 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6.50 సుప్రభాత్ (రి) 6-55 కార్యక్రమ నమీక్ష 7-00 శ్రీ. వా. 7-15 రామకృష్ణయ్య ఓరుగంటి: నాదస్వరం 7-45 భజన్ 8-00 అం. వా. 8-16 హిం. వా. 8-30 హైదరాబాదీ జీవరాజ్: ఘజల్ 8-45 భజన్ 9-00 * ప్రసార సమాప్తి.

మ॥ 12-30 * సాగరి (రి) 12-50 మ. వా. 1-00 శ. సావిత్రి 1-30 వాద్య సంగీతం (రి) 1-50 శ్రీ. వా. 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 గీతావళి: డి. సుశీల 5-45 అష్టపదులు 6-00 కన్నడమున పిల్లల కార్యక్రమము 6-30 మధుమాసం (రి) 6-40 స్థానిక వార్తలు 6-45 గ్రామసీమ, జానపదగీతాలు: డి. సుశీల 7-00 శ్రీ. వా. 7-15 గ్రామసీమ, తెలంగాణా భూసారం, ప్రసంగము వ్యవసాయదారుల నుండి ఈ వారపు లేఖ 7-45 కన్నడమున వా. 8-00 పెళ్ళి జన్మగూర్చి వినోద్‌యూరావు ప్రసంగము 8-15 హిందీదరలీ జీవరాజ్: ఘజల్ 8-30 భజన్, 8-45 హైదరలీ జీవరాజ్ ఘజలు 9-00 అం వా. 9-15 ఉ. వా. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) శాస్త్రీయసంగీతము, టి. జయమ్మాళ్, జి. బాలసరస్వతి; జి. రంగనాథన్: మృదంగం, టి. విశ్వనాథన్: వేణువు ప్రసార సమాప్తి.

సిలోన్ ప్రతినిధివర్గం

బొంబాయి, ఏప్రిల్ 21

భారత దేశంలో డెవలప్‌మెంట్ శాఖలను పరిశీలిస్తున్న తొమ్మండుగురు సభ్యుల సిలోన్ ప్రతినిధివర్గం బొంబాయినుండి న్యూఢిల్లీకివెళ్ళినది. (యు-పి -ఐ)

వాడేళ్ళవ్యాపారులు

గుబ్బాబుచ్చయ్యగారి

కొంగుపేరం కమీషన్ ఏజంట్లు

(కర్నూలు రట్లు)

హైద్రాబాద్ 21-4-1955

120 శేర్ల పల్లా ఒక్కంటికి

కర్ర	145-0-0 175-0-0
ఉసిరి	25-8-0
పొట్టు బియ్యం	29-8-0 34-0-0
నింబర్లు	34-0-0 35-0-0
పొంబర్లుకొత్తవి	39-8-0 41-8-0
పొంబర్లు	43-0-0 51-0-0
తూకలు	18-0-0 24-0-0
గొట్టె బియ్యం	24-0-0 25-12-0
కందులు పెద్దవి	23-0-0 24-12-0
కందులుచిన్నవి	21-12-0 22-0-0
పెసలు	33-0-0 35-8-0
అంగలు	18-0-0 18-4-0
పెసరలు	20-8-0
ఉలవలు	14-8-0 15-0-0
బెల్లం	22-0-0 27-0-0
తెల్లజొన్నలు	17-0-0 21-0-0
ఇరవ కాయలు	100-0-0 130-0-0
ఉల్లిగడ్డ కొత్తది	5-8-0 7-8-0
చింతపండు	21-0-0 27-0-0
మినుములు	20-0-0 21-4-0
తెల్లనువ్వులు	63-0-0 61-0-0
ఇలాతివలుకుచిన్నది (నం॥3)	30-5-0
బోధన్ శక్కరి (నం॥3)	66-8-0
ఆముదాలు	24-8-0 24-12-0
పెద్దకందిపప్పు	32-8-0 33-8-0
చిన్న కందిపప్పు	27-8-0 28-8-0
శనగపప్పు	26-0-0 26-8-0
పెసరపప్పు	37-0-0 38-0-0
మినపపప్పు	54-0-0 55-0-0
అంకపిండి	26-0-0

16 శేర్ల మణుము

సెనియాలు	7-8-0 8-0-0
మెంతులు	8-0-0 8-8-0
జీలకర్ర	3-8-0 4-0-0

12 శేర్ల మణుము

అల్లం	7-0-0 7-8-0
వెల్లిగడ్డ	1-8-0 3-0-0
పల్కుమూసె	8-12-0

ఈ ప్రకారము తూకోజు అయిన ధరలు వ్రాయబడినవి. గిట్టినవర్కులు పరిశీలించుకొనవచ్చును; తెప్పించుకోవచ్చును.

నేటిరాత్రి నేటిరాత్రి

గోయల్ సినీ వారి కానుక.

'వచన్'

తారలు:

గీతాబాలి

బాలరాజ్

నీరు

ఎస్. కె. ప్రేమ్

రాధాకృష్ణ

రమేంద్ర

కుమార్.

సంగీతము:

రవి అండ్ చంద్ర.

దర్శకత్వము:

రాజ్ ఋషి.

పాటలు:

ముకేరమ్ శర్మ.

ఒకే పర్యాయము:

రాయల్ హయ్యద్రాబాదు. ప్యారడైస్ (ఎయిర్ కండిషన్డ్) సికింద్రాబాదు. క్రిష్ణ హయ్యద్రాబాదు.

Trupix. శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి

అదృష్టవంతుడు దురదృష్టుడుగాడు. దురదృష్టవంతుడు అదృష్టవంతుడుగాడు.

విజయా వారి 'చంద్రహారం'

తారాగణం: యన్. టి. రామారావు, యస్. వి. రంగారావు, రేలంగి, శ్రీరంజని, సావిత్రి, జోగారావు.

దర్శకత్వం: కె. కామేశ్వరరావు, బి. ఏ.

ప్యారమౌంట్ టాకీస్ సికింద్రాబాదు.

నేటి నుండి. కమల్ టాకీస్ హయ్యద్రాబాదు.

Trupix.

వి. డి. దేశపాండే

మేదినోత్సవాల్లో పాల్గొనుటకు

చైనా ప్రయాణం

హైదరాబాద్, ఏప్రిల్ 21

హైదరాబాద్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు వి.డి. దేశ్‌పాండే బొంబాయిమీదుగా చైనాకు ప్రయాణమై వెళ్ళారు. ఇకను అక్కడ మే దినోత్సవాలలో పాల్గొనగలరు, అఖిల చైనా కార్మికుల ఫెడరేషన్ ఈ దేశం నుండి కార్మిక సంస్థల ప్రతినిధుల ఆహ్వానించినది. శ్రీ దేశ్‌పాండేకు ఇంతకుముందు మూడుమారులు పాస్‌పోర్టు ఇవ్వ ప్రభుత్వం నిరాకరించినది. ఇక్కడినుండి ఐ.ఎ.టి.యు.సి. ఐ.ఎన్.టి.యు.సి, హింద్ మజ్దూర్ సభ ప్రతినిధివర్గాలు చైనాకు వెళ్ళుకున్నవి. మూడు వారాలు ఈ ప్రతినిధివర్గాలు చైనాలో ఉంటాయి.

(యు. పి. ఐ.)

?

అంజలి వారి

అనార్‌కలి

(తెలుగు)

పెండ్లిండ్ల కొరకు

ప్రత్యేకించి క్రొత్త సరుకు.

బెనారస్, బెంగుళూరు, కంచి, కోయంబత్తూరు,

పెద్దాపురం చీరెలు.

5 గం॥ నుండి 8 గం॥ వరకు.

సరియైన రబిక గుడ్డలు.

ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకొనుడు.

యన్. నరసింలు.

బట్టలదుకాణం.

సుల్తాన్‌బజారు, హయిద్రాబాదు.

A.A.

నూతన రకములలో వచ్చినవి

ట్వీడ్, గాబర్డిన్, సెర్జి, పార్కస్కిన్,

సిల్కు సూటింగులు మొ॥

పెండ్లిండ్ల కొరకు

మా ప్రత్యేక స్టాకును మరువవద్దు.

ఆర్. పెంటోజి

పత్తర్‌గట్టి, ఫోన్: 4769. హైద్రాబాదు.

ఉలెన్, సిల్కు, మరియు నూలు కటింగ్‌సులు

దయచేయండి: కటింగ్ కార్నర్

సుల్తాన్‌బజారు, క్రాస్, హైద్రాబాదు—(ద)

A. A.

గొప్ప వేలం

ఈ క్రింది అస్తిలోగా తోఫ్‌ఖానా వకన్ నజ్బాలస్యాట్టరీ యజమాని యగు మౌల్వీయూర్ మహ్మద్‌గారు వేలంలోకానిన నిబంధనలు పాటించనందున కురల హరాజీచేయుదున్నాము.

మోజంజాహీమార్కెటులుండి బేగంబజారుపోవురోడ్డు శంకర్‌బాగ ఏర్యా తోప్‌ఖానాఎదుట సిమెంట్‌రోడ్‌వగల 8 ఇండ్లు రెండుప్లాట్లు సుమారు 3000 చదరపుగజముల విస్తీర్ణము 831, 832- B. 12 (1 నుండి 4) నెంబర్లు గలది. నల్ల, లైటు, ఫర్ నీచేలూ మున్నగు సౌకర్యములుగలిగి వేరువేరు త్రోవలు గలిగియున్నది. మేనబిల్డింగ్ మరియు రెండుప్లాట్లు కబ్జాయుక్తంగా ఇవ్వగలము. మిగతా ఇండ్లు కిరాయానామాకబ్జాయుక్తం ఇవ్వగలము.

24 ఏప్రిల్ 1955 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు వేరువేరు పేజాలా వేలం చేయబడును.

ప్రభాత్ ల్యాండ్ ప్రాపర్టీ ఆక్షనర్స్

గవర్నమెంట్ పబ్లిక్ [రిజిస్టర్డు] పత్తరుగట్టి హయిద్రాబాదు.

శ్రీ ప్రకాశం గారికి

పెన్షన్

నెలకు వేయిరూపాయిలు

ఇవ్వ ఆంధ్రమంత్రివర్గ యోచన

కర్నూలు, ఏప్రిల్ 21

ఆంధ్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశంగారికి నెలకు వెయ్యిరూపాయల పెన్షన్ ఇవ్వాలన్న ప్రతిపాదనను ఆంధ్రమంత్రివర్గం పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది. ఆంధ్ర జాతీయత ప్రసిద్ధిగాంచిన వీరు భారత స్వాతంత్ర్యానికి, ఆంధ్రరాష్ట్ర సాధనకు చేసిన సేవ అధికమైంది.

వీరు ఆంధ్ర అసెంబ్లీ సభ్యులలు ఐదున్న ఇట్టి పెన్షన్ ఏర్పాటుచేయవచ్చునా, దీనివలన శాసనసభ సభ్యత్వానికి కలిగే అనర్హతల తొలగించుటకు ఏదైనా శాసనంచేయవలసిన అవసరం కలదా? అనువిషయం కాంగ్రెసు హైకమాండ్‌తో సంప్రతింపబడగలదు. ఈ ప్రతిపాదన అమలుజరిగే పక్షంలో క్రొత్త సాంప్రదాయ మొకటి దేశపరచినటుల కాగలదు.

(యు. పి. ఐ.)

ఆంధ్రలో దేవాలయాలఅభివృద్ధి

కర్నూలు, ఏప్రిల్ 21

శిల్పకళకు ప్రసిద్ధిగాంచిన దాదాపు 200 దేవాలయములకుఆర్థికసహాయము చేసి సక్రమనిర్వహణకు తోడ్పడుటకై ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని దేవాదాయ శాఖామంత్రి కె. చంద్రమౌళిగారు తెలిపారు. [యు. పి. ఐ]

స్థానికవార్తలు

24వ తేదీ సాయంత్రం 7గంటలకు ఆర్యవీరదళ ఆధ్వర్యములో గోదినవనము జరుపబడగలదు. ఆర్య ప్రతినిధిసభ అసెంబ్లీసభ్యులు పండిత నరేంద్రజీ పండిత్ రంగారావు శ్రీపతి సీతారాయుడ్డీర్ తదితరులు ఈసంబంధంలో మాట్లాడారు.

వెల్‌స్లీ చర్చి రామ్‌కోటలో వెల్‌స్లీ గైడ్ లిటరరీ సర్కిల్ ఆధ్వర్యాన 23 వ తేదీ సాయంత్రము 6-30 గంటలకు షేక్స్‌పియర్ జరుపబడుతుంది.

ఏప్రిల్ 22 వ తేదీన ప్లాన్లీ గరల్స్ హైస్కూలులో ఇక్బాల్ దినము జరుపబడగలదు. ఈ పాఠశాలకాపల్ రోడ్‌లో గలదు. విద్యాశాఖ మంత్రి గోపాల్‌రావు ఎర్రోటే అధ్యక్షత వహిస్తారు ఈ దినోత్సవానికి.

స్కూల్ ఆఫ్ ఆర్ట్సులో పనిచేస్తున్న దినకర్‌రావు హిందూ భారతప్రభుత్వ కేంద్ర పి. డబ్ల్యు. డి. లో సీనియర్ ఆర్కిటెక్టుగా నియమింపబడినాడు.

రాయచూర్ జిల్లా గంగావతిలో భారతసేవకసమాజం ముప్పుతిరుగులలో హిందీ శిక్షణలో తరగతులు ప్రారంభిస్తున్నది.

హైద్రాబాద్ ప్రభుత్వ ఆటవిక శాఖకు సర్వేయర్ల కొరత కలదు. సివిల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా కలవారు ప్రాంతీయ ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజిద్వారా మే 2 వ తేదీలోగా ఉద్యోగాలకు ప్రయత్నించవలెను.

కేంద్ర కార్మికశాఖామంత్రి ఖండూభాయి దేశాయి ఏప్రిల్ 25 సాయంత్రం 5గంటలకు సికింద్రాబాద్ రైలుకు సమీపంలో గల ముషీరాబాద్‌లోని క్రొత్త మునిసిపల్ పార్కులో ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు స్కీమును హైదరాబాద్‌లో ప్రారంభిస్తారు. రాష్ట్రముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు అధ్యక్షత వహిస్తారు.

షాద్‌నగర్ తాలూకా సంతపూర్‌కు చెందిన అచ్చిరెడ్డిగారు 68 ఎకరముల 37 గుంటల భూమిని సమితికి విరాళముగా ఇచ్చారు.

మీ కొరకు

అంజలి వారి

అనార్‌కలి

(తెలుగు)

1955 ఏప్రిల్ 23-24

శని, ఆదివారములు

మ్యాటినీలు

ఆర్. కె. ఫిలిమ్స్ కానుక

ప్రేమలేఖలు

(తెలుగు)

తా:— రాజ్‌కపూర్, నర్గిస్,

విజయలక్ష్మి

దిల్‌షాద్ టాకీస్

ఉస్మాన్‌షాహి మిల్లు

ఇద్దరు కార్యకర్తల నిరశనదీక్ష

నాందేడ్, ఏప్రిల్ 21

ఉస్మాన్‌షాహి మిల్లు వర్కర్స్ యూనియన్‌యొక్క ఇద్దరు కార్యకర్తలు రాజ్‌మహమద్ ముల్లయ్య నాందేడ్‌లోని మిల్లుఎదుట మేనేజమెంటు కార్మికుల చోనసు డిమాండ్‌సు పూర్తిచేయనందుకు తొలగింపబడినవన్నెండుమంది కార్మికుల తిరిగి పనిలోకి తీసుకోనందుకు నిరశనదీక్షను చేస్తున్నారు.

ఈ ఇద్దరు ఏప్రిల్ 18 వ తేదీన అరెస్టు చేయబడి కోర్టుముందు హాజరుపెట్టబడినారు. వీరిని కోర్టులెజాలుపై విడుదల చేసినది. కోర్టువారి ఊరేగింపుద్వారా మిల్లుగేటువద్దకు తీసుకొనిరాబడిన వీరు తిరిగి నిరశనదీక్షను ప్రారంభించారు. వర్కర్స్ వీరివట్ల సానుభూతి సూచకంగా బాయ్‌కాట్ చేశారు. (యు. పి. ఐ.)

జనగామ తాలూకా

ఉపాధ్యాయుల సభ

జనగాము, ఏప్రిల్ 21

జనగాము తాలూకా ఉపాధ్యాయుల సభ ఇక్కడి ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో ఏప్రిల్ 17, 18 తేదీలలోజరిగినది. విద్యాశాఖమంత్రి గోపాల్‌రావు ఎర్రోటే ఈ సభలను ప్రారంభించారు.

మంత్రిగారు తమ ప్రసంగంలో సర్వార్థసాధక పాఠశాలలు చేసిన స్కూళ్ళ అవసరతను వివరించారు. ప్రాథమిక స్కూళ్ళలో చేయవలసిన అభివృద్ధి చాలా కలదని అన్నారు. ఉపాధ్యాయుల గ్రేడు రు. 50-65 మార్పుబడినదన్నారు. ఉపాధ్యాయులు కష్టించినచేసి విద్యార్థులను హెచ్చించాలని కోరారు.

అఖిల భారత ప్రాథమిక ఉపాధ్యాయుల ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ ఐ. శేషయ్య స్వల్పమైన సంస్కరణల వల్లకలిగే ప్రయోజనంకొద్దిదనిప్రభుత్వ ఉద్యోగుల వేతనాలలో తేడా 1-30 దన్నా ఎక్కువదామాషాలో ఉండరాదని ప్రభుత్వ ఉద్యోగి కనిష్ఠవేతనం రు. 25 వందలుఉన్నందున క్రిందిఉద్యోగి కనీనవేతనం రు. 80 కన్నా తక్కువ ఉండకుండా చూడాలని అన్నారు.

[ఎ. ఎన్- ఎన్.]

మంచిర్యాలలో దొంగతనాలు

మంచిర్యాల, ఏప్రిల్ 21

ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల మండి చేరిన ఒకవార్తనుబట్టి రంగకారీ మిల్లుల యజమాని శ్రీ క్రిష్ణకార్ గృహము ఒక పక్షములో రెండు పర్యాయములు దొంగలదాడికి గురియైనది. మార్చి 30 వ తేదీన దొంగలుఒక కిటికీ యొక్క ఇనుప చువ్వలు తొలగించి లోన దొరకని సుమారు రు. 6 వేల విలువగల వెండి బంగారు ఆభరణములు అపహరించారు.

రెండవదఫా ఏప్రిల్ 16 అర్ధరాత్రి వేళ 4 గురు దొంగల జట్టు మరల ఉద్యమించినది. అంతటిలో గృహస్థులు మేల్కొన్నారు. ఈ సంగతి గ్రహించి దొంగలు పలాయనపరాయణులయ్యారు. ఆప్రకారములో ఒకవ్యక్తి మంచిర్యాల పోలీస్ స్టేషనకు చెందిన కాన్‌స్టేబిల్ అని అనుమానింపబడి గృహస్థులచేత అరెస్టు చేయబడ్డాడు. అతను పోలీసుల కప్పగింపబడ్డాడు. ఈ సంగతులు (పోలీస్) దొంగలముఠాకు చెందిన వ్యక్తియేనా అనే విషయం పర్యాప్తపరుచుచున్నది.

[ఎ. ఎన్- ఎన్]

కమ్యూనిస్టుల దౌర్జన్యం

సూర్యాపేట, ఏప్రిల్ 16

సూర్యాపేట జాతీయవిద్యార్థిసంఘ కన్వీనర్ ఇట్లు వ్రాస్తున్నారు:-

"ఒక స్థానికకమ్యూనిస్టు కార్యకర్త యగు శ్రీ కాకి చంద్రారెడ్డి యను వారు, మా జాతీయ విద్యార్థి సంఘ కార్యకర్తయగు శ్రీ నిమ్మకంటి సోమన్నగారి గుండెవద్దకు వెళ్ళి, "మీ కొమారుడు చెడిపోవుచున్నాడు, జాగ్రత్త, మాకత్తికిరెండు పేపులపదును గలదు" యని బెదిరించి వెళ్ళారు.

ఇంకా ఇతర కమ్యూనిస్టు నాయకులు మా జాతీయ అకాయిండికి వెళ్లి వారి తల్లిదండ్రులకు చేసిన నష్టములకు నిదర్శనములు గలవు."

పెప్సూ కాంగ్రెస్ అసెంబ్లీపార్టి

పాటియాలా, ఏప్రిల్ 12

పెప్సూ కాంగ్రెస్ అసెంబ్లీ పార్టి నాయకుడుగా శ్రీ బ్రిష్ణాకర్ ఏకగ్రీవంగా ఎన్నికానబడినాడు.

యు. పి. ఐ

30 లక్షల ఎకరాల భూమి

57 లోగా హయిద్రాబాదు రాష్ట్రంలోసేకరింపబడవలెనని

మందారా

హైద్రాబాద్, ఏప్రిల్ 21

ఆచార్య వినోబాభావే కార్యదర్శి దామోదర దాస్‌జీ దారాచే ఇబ్రాహింపట్నం తాలూకాలోని మేడ్‌పల్లిలో భూదాన కార్యకర్తల శిబిరం తెరవబడినది.

రెవెన్యూమంత్రి కె. వి. రంగారెడ్డి, పబ్లిక్‌వర్క్సుమంత్రి డా॥ మేల్‌కోటే, రాజుకిషన్‌భాత్, శ్రీ ధర్ నాయక్, బిడ్రీచంద్ చౌధరి మొదలగువారు మాట్లాడినారు. దాదాపు 2500 గ్రామస్థులు శిబిర ప్రారంభోత్సవాన్ని తిలకించారు.

1957 సంవత్సరంలోగా 5 కోట్లఎకరాలభూమి మొత్తందేశంలో సేకరింపబడవలెనని హయిద్రాబాదు రాష్ట్రంలో దానివాటా కనీసం 30 ఎకరాలభూమి ఉన్నా సేకరింపబడవలసి ఉన్నదని హయిద్రాబాదులో ప్రభుత్వంఅమలు జరుపుతున్న భూసంస్కరణలనుసరించి ప్రభుత్వం పదిలక్షలఎకరాల సమర్పకలదని మిగతా భూమిని విరాళాల ద్వారా సేకరించాలని శ్రీయుత్ దారా అన్నారు.

ఉపన్యాసాలఅనంతరం భూదాన ఉద్యమాన్నిగూర్చి నాటకము మహాత్మాగాంధీజీవితము ఆచార్య వినోబాభావే తెలంగాణా పర్యటనసూర్చి హయిద్రాబాదు సమాచార పౌరసంబంధశాఖవారిచే వలచిత్రములు ప్రదర్శింపబడినవి.

(ఎ. ఎన్. ఎన్.)

త్రేదీకై

నిరీక్షించండి.

అంజలి వారి

అనార్‌కలి

(తెలుగు)

గోవా జైలులో

ఒక సత్యాగ్రహి

మరణం

పోర్చుగీస్ అధికారుల

హింసా చర్యలకు బలి

బెల్గాం, ఏప్రిల్ 21

లక్ష్మణ్ వసింగ్‌కర్ అను గోవా సత్యాగ్రహి పోలీసులు అరెస్టుచేసి చిత్రహింస పెట్టినందువల్ల తగిలిన గాయాలతోనే అస్పత్రిలో అసువులు బాశాడు.

ఇక్కడికిఅందిన సమాచారంపోర్చుగీస్ అధికారులు ఇతని మృతకాయాన్ని గూడా వారి బంధువులకు ఇవ్వనిరాకరించి రహస్యంగా అంత్యక్రియలు జరిపారని తెలుపుతున్నది.

పోర్చుగీస్ అధికారుల అమానుష ప్రవర్తన నిర్దాక్షిణ్యమైన హింస దాని హద్దులుదాటిపోయినది. అధికారులు ఈవిధంగా స్వాతంత్ర్య ఉద్యమాన్ని అణచగోట్టుకున్నారు. ఇప్పుడు ప్రజలు మరణమో స్వాతంత్ర్యమో అన్న దీక్షతో పనిచేస్తున్నారు.

స్వల్ప అనుమానాలమీదనే వెళ్ళుకుందిగోవన్‌లు అరెస్టు చేయబడి వివిధ జైలుశిక్షలకు గురి చేయబడుతున్నారు. పోర్చుగీస్ అధికారుల చర్యలు వారి సైన్యం మరియు పోలీసులలో గూడా అనన్యభావాన్ని కలిగిస్తున్నవి. పోలీసులు సైనికులు విడివడి భారతయూనియన్ శరణుకోచ్చుచున్నారు. ఇప్పటి వరకు ఈవిధంగా ముగ్గురు సైనికులు భారత భూభాగంలో ప్రవేశించి భారత పోలీసులకు తమ్ము తాము అప్పగించుకొన్నారు. వీరు వచ్చేటప్పుడు రకరకాల ఆయుధాలు మందుగుండు సామగ్రి జీపులను తెస్తున్నారు. గోవా జైళ్ళలో 325 మంది రాజకీయఖైదీలు ఉన్నారు. వీరిలో 94 మంది వివిధ లాకప్‌లలోను మిగతావారు ఆర్థర్ జైలులోను ఉన్నారు. [యు-పి-ఐ]

ఉత్కళ యూనివర్సిటి

భువనేశ్వర్, ఏప్రిల్ 20

ఒరిస్సాఅసెంబ్లీ 1943 సంవత్సరపు ఉత్కళ యూనివర్సిటి చట్టాన్ని సవరించినది. ప్రభుత్వ పాలబ్యమునకు అతీతంగా యూనివర్సిటి వైస్‌ఛాన్సలర్ అధికారముల కలిగి ఉండునటుల ఈ సవరణ అవకాశమిస్తున్నది.

(ఎ. ఎన్. ఎన్.)

రైలు ప్రమాదాలు

1955 జనవరి 31 వరకు 861

జరిగినవని వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

1954 నవంబర్ 1 వ తేదీనుండి 1955 జనవరి 31 వ తేదీలోగా 861 రైలుప్రమాదాలు దేశంలో జరిగినవని రైల్వేల డిప్యూటీమంత్రి అలగేశన్ నిన్న లోకసభలో ఒక ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానమిచ్చాడు. ఈ ప్రమాదాలలో 13 మంది మరణించారు, 17 మంది తీవ్రంగా గాయపడినారు.

వ్యవసాయమంత్రి ఎ. పి. జైన్ 1954 సంవత్సరపు మొదటి 11 నెలలలో 21972 ఉత్పుల చేలు పిలోన్ బర్మాలకు ఎగుమతి చేయబడినవని తెలిపారు. (యు-పి-ఐ)

మహాదేవసింగ్

మాస్కో ప్రయాణం

హయిద్రాబాద్, ఏప్రిల్ 21

పి.ఎస్.సి. నాయకుడు బి. ఎస్. మహాదేవసింగ్ గతరాత్రి క్రొత్తఢిల్లికి ప్రయాణమైనారు. అక్కడినుండి వీరు మే దినోత్సవాలలో పాల్గొనడానికి మాస్కో వెళ్ళుతారు.

రష్యా ట్రేడ్ యూనియన్ సంస్థల ఆహ్వానంపై హింద్ మజ్‌దూర్ సభ మే దినోత్సవాలలో పాల్గొనుటకు పంపుతున్న ప్రతినిధి వర్గంలో సభ్యుడుగా మహాదేవసింగ్ వెళ్ళుకున్నాడు.

(యు. పి. ఐ.)

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, ఏప్రిల్ 20	
ప్రారంభం	33.07
ముగింపు	33.25

మీ అభిమాన

థియేటరుల వద్ద

ఎదురు చూడండి

అంజలి వారి,

అనార్‌కలి

(తెలుగు)

సెంట్రల్ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

ఈ కింద వివరింపబడినట్టుగాఆయా డివిజన్‌లలోగల సైర్‌మెన్ 'బి' గ్రేడు. 60-80 (పి) ఖాళీలకు డివిజనల్ ట్రాన్స్‌పోర్టు సూపరింటెండెంట్‌చే వరభాస్తులు ఆహ్వానింపబడుతున్నవి.

బొంబాయి 6, భుసావల్ 42, నాగపూర్ 10, ఝాన్సీ 56, జబల్‌పూర్ 32, పోలాపూర్-, సికింద్రాబాద్ 34, మొత్తం 180.

అర్హతలు: అభ్యర్థులు మెట్రిక్యులేషన్‌కు మూడు సంవత్సరాల ముందు గల మిడిల్ స్కూల్ స్థాయిని విద్యనభ్యసించి ఉండాలి. ఆటపాటల్లో స్పోర్ట్సులో ప్రావీణ్యముంటే అదనపు అర్హతగా గణింపబడుతుంది. కనీసపు ఎత్తు 5 అ - 4 అంగుళాలు, లోయ్యకొలత 30 అం. ఉండాలి. కళ్ళద్దాలు లేకుండా చూపు మూములుగా ఉండాలి.

వయస్సు పరిమితి: 1-5-55 నాటికి 17 నుండి 21 సంవత్సరాలలోపు వయస్సుండాలి.

ఈ కింది కేసుల్లో పైవయోపరిమితి నిబంధన వర్తింపబడదు:

(1) షెడ్యూల్డు కులాలు, ట్రైబ్‌ల వారయితే ఐదు సంవత్సరాల అధిక వయస్సు ఉండవచ్చు.

(2) పాకిస్థాన్‌నుండి వచ్చిన నిజమైన నిర్వాసితులు, జమ్మూకాశ్మీర్ అవిముక్త భాగాలవారు అయితే 30 సంవత్సరాలవారైనా అంగీకరింపబడుతారు.

(3) మాజీ సైనికులైతే వారెన్నాళ్ళు సైన్యంలో పనిచేశారో అన్నాళ్ళు అధిక వయస్సుండవచ్చు (30 సంవత్సరాలకు మించి ఉండరాదు.)

(4) ఈ రైల్వేలో సైర్‌మెన్ 'సి'గా పనిచేస్తున్న వారయితే వారి రైల్వే సర్వీసు ఎన్నాళ్ళో అన్నాళ్ళు అధిక వయస్సుండవచ్చు, లేదా 30 సంవత్సరాల వయస్సుండవచ్చు (ఏది తక్కువ లెక్కకువస్తే అది.)

ఈ పదవుల రిజర్వేషన్ యీ విధంగా ఉంటుంది:

13 శాతం షెడ్యూల్డు తరగతులకు, 7 శాతం షెడ్యూల్డు ట్రయిబ్‌లకు, 7.2 శాతం ఆంగ్లోఇండియన్లకు.

అభ్యర్థులు ఒక యేడాది శిక్షణ పొందాలి. ఈ సమయంలో నెలకు 50 స్టయిపెండ్ ఇవ్వబడుతుంది. శిక్షణ విజయవంతంగా పూర్తయితే సైభాళీలలో నియమింపబడగలరు. నిబంధనల ప్రకారం కరవుభత్యము లభిస్తుంది.

1 రూపాయి మనీ ఆర్డర్ కట్టి (షెడ్యూల్డు తరగతులు ట్రయిబ్‌లు, నిర్వాసులైతే 4 అణాలు) బొంబాయి, భుసావల్, నాగపూర్, ఝాన్సీ, జబల్‌పూర్, సికింద్రాబాదుల్లోని డివిజనల్ ట్రాన్స్‌పోర్టుసూపరింటెండెంట్లకార్యాలయాలనుండి నిర్ధారిత దరఖాస్తు ఫారాలుపొందాలి. దరఖాస్తుతోపాటు వయస్సు, అర్హతలు, ఆటపాటల్లో ప్రావీణ్య మున్నగు అంశాలను బుకాపువరచే పత్రాలుకూడా జతపరిచి 8-5-55నాడుగాని ఆలోగా గాని ఆయా డివిజనల్ ట్రాన్స్‌పోర్టు సూపరింటెండెంట్ కార్యాలయాలకు అందజేయాలి.

నేటిరాత్రి నేటిరాత్రి

6 వ మహత్తర వారము

ఫిలిమ్‌స్థాన్ వారి మ్యూజికల్ చిత్రము

"నాగిన్"

వైజయంతిమాల యొక్క గేవాకలర్స్ నృత్యములతో.

దిల్‌షాద్ హయిద్రాబాదు.

అడ్వాన్సు బుకింగ్ 11 గం॥ నుండి 1-0 గం॥ వరకు.

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

భూమిలేని వారికి భూమి ఆచార్య వినోబాభావే ఉద్బోధ. ఈ వార్త యొక్క నిజమును మీరు కూడ చూడండి.

...సారథి చిత్రం...

రోజులు మారాయి

(తెలుగు)

తారలు:- నాగేశ్వర్రావు, సి. యస్. ఆర్, రేలంగి, జానకి, హేమలత, అమ్మాజి.

దర్శకత్వము:- తాపి చాణిక్య.

4. వ సంయుక్తవారము.

దీపక్ మహల్ హయిద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.

రాజరాజేశ్వరి వరంగల్.

ఆటలు సమయములు: 2-30, 6-15, 9-30 గం॥

Cima. ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

అరుదుగా వచ్చు చిత్రము.

తల్‌వార్ ఫిలిమ్స్ కానుక

'రుఖ్‌సాన'

తా: మీనకుమారి, కిషోర్‌కుమార్, షమ్మి, రణ్‌ధీర్ మొ॥

దర్శకత్వము:- ఆర్. సి. తల్‌వార్.

సంగీతము:- నజ్జా.

మీ అభిమాన థియేటరుల యందు

(Trupix) మెసర్స్ ప్రకాష్ పిక్చర్స్ 5. గాస్‌మండి సికింద్రాబాదు ద్వారా విడుదల.

Edited Printed and Published by N. NAROTHAM REDDY—M. A for the Golkonda Publications Ltd., at Golkonda Press, Hyderabad.